



# సర్పంచ్‌లకు గౌరవ వేతనాలేవి?

**18 నెలలుగా అందని వైనం -ఎంపీటీసీలకూ నో శాలరీ..**

**పంచాయతీలను నిర్వీర్యం చేసిన వైసిపి**

**కూటమి ప్రభుత్వమైనా సహకరించాలని వేడుకోలు**



**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం, నెల్లూరు సెప్టెంబర్ 22**

గ్రామాల్లో సకల మౌలికసదుపాయాలు కల్పించి, గ్రామస్తులకు అన్ని విధాల అండగా ఉంటూ, గ్రామ పరిపాలనను సాగించే స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు జీతాలు అందడంలేదు. 18 నెలలుగా గ్రామ సర్పంచ్ లకు, దాదాపు ఏడెనిమిది నెలలుగా ఎంపీటీసీలకు సంబంధిత ప్రభుత్వాలు గౌరవ వేతనాలు విడుదల చేయడం లేదు. గ్రామ స్వరాజ్యం సాధించడంలో కీలకంగా వ్యవహరించే సర్పంచ్, ఎంపీటీసీలకు సమయానికి వేతనాలు ఇవ్వడంలో ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరించడంతో గ్రామ పరిపాలన కూడా కుంటుపడుతోంది. స్థానిక సంస్థలకు, గ్రామ స్వరాజ్యానికి పెద్దపీట వేస్తామని ప్రకటించిన గత వైసీపీ ప్రభుత్వం సర్పంచ్ ల వేతనం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే కొన్ని నెలలుగా జీతాలు పెండింగ్లో ఉండిపోయాయని, రాష్ట్రంలో కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వమైన తమ సాధక, బాధలు అర్థం చేసుకుని తమకు గౌరవ వేతనాలు విడుదల చేయాలని వారు కోరుతున్నారు. కాగా ప్రకాశం జిల్లాలో 715 మంది సర్పంచులు, నెల్లూరు జిల్లాలో 722 మంది పంచాయతీ సర్పంచ్ లకు గౌరవ వేతనాలు విడుదల కావాల్సి ఉంది. సర్పంచ్లకు, ఎంపీటీసీలకు నెలకు రూ. 3వేల చొప్పున గౌరవ వేతనం గా ఇవ్వాల్సి ఉంది. సర్పంచ్ లకు 2021 ఫిబ్రవరి నెలలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సర్పంచ్ ఎన్నికలు నిర్వహించారు. వాస్తవంగా అంతకుముందు ఉన్న సర్పంచ్ పదవీకాలం ముగిసిపోయి అప్పటికే రెండు సంవత్సరాలు దాటింది. కరోనా, ఇతర కారణాల వల్ల ఎన్నికల సంఘం సర్పంచ్ ఎన్నికలను వాయిదావేస్తూ వచ్చింది. తదనంతరం 2021లో ఫిబ్రవరిలో నోటిఫికేషన్ ఇచ్చి, నాలుగు దశల్లో ఎన్నికలు నిర్వహించారు. ఫిబ్రవరి లో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించారు.

**ఎన్నికల కోసం రూ. లక్షల్లో ఖర్చు..** గ్రామ పంచాయతీ ఎన్నికలంటేనే అటు డబ్బు, కులం, పరువు, ప్రతిష్టలకు అత్యధిక ప్రాధన్యత ఇచ్చే ఎన్నికలుగా పేరుంది. పార్టీలతో ప్రత్యేక్షంగా సంబంధం లేనప్పటికీ సర్పంచ్ ఎన్నికల్లో ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు, సత్సంబంధాలు ఉన్న వ్యక్తులు గ్రామ సర్పంచ్ పదవి కోసం పోటీపడుతుంటారు. ఈ నేపథ్యంలో రూ. లక్షలకు లక్షలు ఖర్చు పెడుతుంటారు. గత ఎన్నికల్లోనూ సర్పంచ్ అభ్యర్థులు రూ. లక్షలకు లక్షలు వ్యయం చేశారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు గిఫ్ట్ ఇచ్చారు. నగదును అందజేశారు. డిజిటల్ రూపంలోనూ కరెన్సీని అందించారు. దీంతో మైనర్ పంచాయతీలకు పోటీపడిన సర్పంచ్లు రూ.10 నుంచి రూ. 20లక్షల వరకు వ్యయం చేయగా.. మేజర్ పంచాయతీల్లో రూ.25 లక్షల నుంచి రూ.50 లక్షలపైబడి వ్యయంచేశారు. పార్టీ, ప్రతిష్టలతో చాలా మంది సర్పంచ్ అభ్యర్థులు అప్పులు చేసి మరీ సర్పంచ్ ఎన్నికల్లో పోటీచేశారు. వైసీపీ అధికారంలో ఉండటంతో చాలా వరకు వైసీపీ సానుభూతిపరులే విజయం సాధించారు. దాదాపు ఎక్కువగా పంచాయతీల్లో గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. అయితే పెద్దస్థాయిలో విజయం సాధించినప్పటికీ వారిలో ఆ ఆనందం లేదు. గ్రామ పంచాయతీలకు సమాంతర వ్యవస్థలా సచివాలయ వ్యవస్థ తీసుకురావడం, చెక్ పవర్ ని కూడా ఇవ్వకపోవడం, టిడిపి గెలిచిన చోట సర్పంచులకు అసలు విలువ లేకుండా చేయడం వంటి తదితర అంశాలతో సర్పంచులు తీవ్ర అవమానం పాలయ్యారు. పంచాయతీలకు సంబంధించి కేంద్ర రాష్ట్ర నిధులను కూడా మళ్లించడంతో సర్పంచ్ లు ఒక విధంగా రబ్బర్ స్టాంపుల్లా తయారయ్యారు.

**18 నెలలుగా జీతాలు పెండింగ్...** వ్యయ ప్రయాసల కోర్చి విజయం సాధించిన సర్పంచులకు వైసీపీ ప్రభుత్వం జీతాలు ఆపేసింది. వారి గౌరవ వేతనాలకు సంబంధించి ఎప్పటికప్పుడు ప్రత్యేక నిధులను విడుదల చేయాల్సి ఉండగా వైసిపి హయంలో దాదాపుగా 12 నెలలపాటు జీతాలు పెండింగ్ లో పెట్టారు. ఆ తర్వాత ఎన్నికల కోడ్ రావడం, నూతన ప్రభుత్వం అధికారంలోకి ఇతరత్రా కారణాలతో గౌరవ వేతనాలకు సంబంధించిన అంశాలు ఇప్పటికీ కొలిక్కిరాలేదు. ఇప్పటికీ దాదాపు 18 నెలలుగా గౌరవ వేతనాలు రావడం లేదని సర్పంచ్ లు వాపోతున్నారు. పంచాయతీ జనరల్ ఫండ్స్ లో నుంచి మినహాయించే అవకాశం సర్పంచులు లేకపోవడంతో, జీతాలు అందక తీవ్ర అసౌకర్యానికి, అవమానానికి గురవుతున్నారు. ప్రభుత్వం గ్రాంట్లు విడుదల చేస్తే, అవి నేరుగా ఖాతాల్లో (సీఎఫ్ఎంఎస్) జమ అవుతాయి. తర్వాత ఆ గ్రాంట్లను సర్పంచ్, సంబంధిత సెక్రటరీ వేలిముద్ర ద్వారా డ్రా చేసి, పంచాయతీ సర్పంచులకు జమచేస్తుంటారు. ఇప్పటికైనా కనీసం నూతన ప్రభుత్వం అయిన దృష్టి సారించి సర్పంచులకు గౌరవ వేతనాలు అందజేయాలని సర్పంచులు కోరుతున్నారు.

పెన్ పవర్ – 10 YEAR ANNIVERSARY 2014 - 2024
గుంటూరు పల్నాడు తిరుపతి
బాపట్ల। ప్రకాశం। నెల్లూరు

## గిద్దలూరు పోస్టా ఆఫీసుల్లో పాస్ బుక్స్ కొరత

# ఇబ్బందుల్లో ఖాతాదారులు

**పట్టించుకోని తపాలా ఉన్నతాధికారులు**

**ఇండెంట్ పెడుతూనే ఉన్నాం స్థానిక అధికారులు**

**జెనరేటర్ ఉంది కాని పనిచేయదు -కరెంట్ పోతే అంతే సంగతులు**

**క్యాష్ కు ఇబ్బందులే పెద్ద మొత్తంలో క్యాష్ కావాలంటే మార్కాపూర్ వెళ్లి తేవాలంతారు**

**ఇది పోస్టాఆఫీసు ల్లో దుస్థితి**

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 22**

గిద్దలూరు తపాలా కార్యాల్లో పాసపుస్తకాలు గత రెండునెల్లలుగా లేకపోవటంతో కొత్తగా డిపాజిట్ చేసిన ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారు , కొత్తగా సేవింగ్స్ అకౌంట్స్ ,ఆర్డిలు చేసిన వారిపరిస్థితి అంతే .ఈ తంతు గత రెండు నెలలుగా సాగుతుందిని ఖాతా దారులు వాపోతున్నారు. పోస్టాపీసులో ఏ ఖాతా ప్రారంభించినా పాస్ పుస్తకాలు లేవు అవిరాగానే ఇస్తామని స్థానిక అధికారులు చెప్పి ఖాతాదారులను పంపుతున్నారు, దీంతో ఖాతాదారులు లబోదిబోమంటున్నారు . ఇక పెద్దమొత్తంలో నగదు విత్ డ్రా చేసుకోవాలంటే ప్రసుతం అంత క్యాష్ లేదు మీ భ్యాంకు అకౌంట్ ఉంటే భ్యాంకుకు పంపిస్తాం అక్కడ తీసుకోండి అని చెపుతున్నారు స్థానిక తపాలా అధికారులు. లేదంటే రెండు రోజులుంంటే మార్కాపురం మనిషిని పంపి తెప్పిస్తాం అని చెపుతున్నారు ఇక్కడ విత్ డ్రా ఫారం వ్రాసుకొని గంటల తరబడి క్యూ లో నిల్చుని మళ్ళీ బ్యాంకు కు వెళ్లి మరో విత్ డ్రా ఫామ్ వ్రాసుకొని మరోమారు క్యూలో గంటల తరబడి కూర్చోవాల అని ఖాతా దారులు ప్రశ్నిస్తున్నారు, స్థానిక తపాలా అధికారులు సమాధానం చెప్పలేక పోతున్నారు , ఒక్కోసారి సహనం కూడా కోల్పోతున్నారని వాపోతున్నారు . ఇది ఇలాఉండగా గిద్దలూరు తపాలా కార్యాలయంలోకరెంటుకు అంతరాయం మేర్పడితే సేవలకు ఇబ్బందులు కలుగకుండా గతమేప్పుడో ఖాతాదారుల సౌకర్యం కోసం జెనరేటర్ ఏర్పాటు చేశారు కానీ ప్రస్తుతం ఆ జెనరేటర్ గత కొన్నేళ్లుగా పనిచేయక మూల పడింది దీంతో కరెంట్ పోతే ఖాతాదారుల పరిస్థితి అధోగతే కరెంట్ వచ్చే వరకు వేచి ఉండాల్సిన దుస్థితి. కాకుండా విత్ డ్రా, పే స్లిప్ లు కుడా కరువే ఇది గిద్దలూరు ,పరిసర ప్రాంతాలలో ని తపాలా కార్యాలయాల్లో సేవ పరిస్థితి.




# నియోజకవర్గంలో శాంతిభద్రతలకు ప్రాధాన్యం

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**









**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 22:**

నియోజకవర్గంలో శాంతి భద్రతలకు ప్రాధాన్యత కల్పిస్తామని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు సూచన మేరకు కందుకూరు పెద్ద బజారు నందు ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కళ్యాణం మండపం నందు ఫ్రెండ్లీ పోలీసింగ్ లో భాగంగా శనివారం రాత్రి కందుకూరు పోలీస్ వారు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఊరుకునే ప్రసక్తి లేదని అన్నారు. ఎన్నికల ముందు తాను హామీ ఇచ్చిన ప్రకారం పట్టణంలో ఆర్యవైశ్య సోదరులు ప్రశాంత వాతావరణంలో వ్యాపారం చేసుకునేందుకు అన్ని విధాలా తాను అండగా ఉంటానని అన్నారు. ఆర్యవైశ్యుల్లో తన మిత్రులు, తన ఆప్తులు ఎంతోమంది ఉన్నారని అన్నారు. ఏ ఆర్యవైశ్యునికి కష్టం వచ్చినా అది తన కష్టంలా భావించి వెంటనే దాని పరిష్కార మార్గానికి కృషి చేస్తానని అన్నారు.కందుకూరు పట్టణంలో ఎటువంటి దొంగతనం జరిగిన వెంటనే దానిని గుర్తించేందుకు అన్నిచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సీసీ కెమెరాలకు ప్రతి ఒక్కళ్ళు సహాయ సహకారాలు అందించాలని కోరారు. గాయత్రి జ్యువెలరీలో జరిగిన దొంగతనం కేసులో కష్టపడి దొంగలను పట్టుకున్న కందుకూరు సిఐ వెంకటేశ్వరరావును వారి సిబ్బందిని అభినందించారు. కందుకూరు సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వ్యాపారం చేసుకునే ప్రతి ఒక్క వ్యాపారస్తుడు, పట్టణంలో నివసించే ప్రతి ఒక్కళ్ళు తమ విలువైన వస్తువులను భద్రపరుచుకునే విషయంలో జాగ్రత్తలు వహించాలని కోరారు. సీసీ కెమెరాలు ఉండటంవలనే గాయత్రీ జ్యువెలర్స్ లో దొంగతనం చేసిన దొంగ దొరికాడని అన్నారు. కావున ప్రతి షాపులో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ట్రాఫిక్ సమస్య ప్రతి ఒక్కళ్ళు బాధ్యతాయుతంగా తమ వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని కోరారు. ఒక శాసనసభ్యులు ఇలా సమావేశాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని అన్నారు. పట్టణ ఎస్ఐ సాంబశివయ్య మాట్లాడుతూ పట్టణంలో ప్రజలందరూ శాంతి భద్రతల విషయంలోనూ, ట్రాఫిక్ విషయంలోనూ పోలీసు వారికి సహకరించాలని కోరారు. వి.పి.జి జ్యువెలర్స్ యజమాని వేముల సుకుమార్ గుప్తా సీసీ కెమెరాలు కోసం 50 వేల రూపాయల అందిస్తానని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం సభకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి గుడ్డ సంచులను పంపిణీ చేశారు. అంతకుముందు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరరావు కి సభా నిర్వాహకులు, ది బులియన్ మర్చంట్ అసోసియేషన్ వారు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు మురారిశెట్టి సుధీర్ కుమార్, కొత్తూరి సుధాకర్ రావు, కోటా కిషోర్, చక్కావెంకట కేశవరావు, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రెసిడెంట్ కోట నరసింహం, ది బులియన్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, సెక్రెటరీ తుమ్మపూడి సురేష్, రామాలయం ప్రెసిడెంట్ మురారి శెట్టి వెంకట సుబ్బారావు, వినాయక స్వామి ఆలయ ప్రెసిడెంట్ బొగ్గవరపు సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ చీదెళ్ల పిచ్చయ్య తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.




# చుట్టమా... అధికారా..?

**చుట్టం చూపు గా వస్తున్న తహసిల్దార్**

**బాధ్యతలు చేపట్టిన రెండు నెలల నుండి వారానికి రెండు లేక మూడు రోజులే... డ్యూటీ**

**సమయపాలన పాటించని అధికారులు, సిబ్బంది**

**పని నిమిత్తం కార్యాలయానికి వచ్చేవారిపై దురుసు ప్రవర్తన**

**కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ**

**పుల్లల చెరువు పెన్ పవర్ సెప్టెంబర్ 22**

పుల్లల చెరువు తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పుల్లల చెరువు మండల కేంద్రములో తహశిల్దార్ ఆఫీస్ నీ తహశిల్దార్ చుట్టం చూపుగా చూసి వెళ్తున్నాడని ఆరోపణలు ప్రజల నుండీ గట్టిగానే వినపడుతున్నాయి. తన అత్తగారింటికి వచ్చి వెళుతున్నట్లు వెళుతున్నాడని, పదవీ బాధ్యతలు చేపట్టిన రెండు నెలల నుండి వారానికి రెండు లేక మూడు రోజులే వచ్చీ వెళ్తున్నాడనీ ఆరోపణలు లేకపోలేదు.ఏవైనా సర్టిఫికెట్లు కోసం వారం రోజులుగా చెప్పులు అరిగేలా ఆఫీస్ చుట్టూ తిరగాల్సి వస్తుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడొస్తాడో ఎప్పుడు వెళ్తాడో తెలియదని కనీస సమాచారం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత శనివారంఉదయం 11:40 గంటలవరకూ కార్యాలయ అధికారులు, సిబ్బంది ఒక్కరూ రాకపోవడం గమనార్హం. ఆ తర్వాత నుంచి నెమ్మదిగా ఒక్కొక్కరు కార్యాలయానికి చేరుకున్నారు. దీంతో పని నిమిత్తం కార్యాలయానికి వచ్చిన ప్రజలు వేచిచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రతిరోజు మండలంలోని పలు గ్రామాల ప్రజలు కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం తహసీల్దార్ కార్యాలయానికి వస్తుంటారు. ప్రజలు భూ సంబంధిత, పలు సర్టిఫికెట్ల జారీ తదితర విషయాల గురించి కార్యాలయ సిబ్బందిని అడిగితే చెప్పకపోగా.. దురుసుగా ప్రవర్తిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదేమిటని సిబ్బందిని నిలదీస్తే మీ దిక్కున్న చోట చెప్పుకొమ్మని తెగేసి చెబుతున్నారని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. కార్యాలయ సిబ్బంది పనితీరుపై మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**కొరవడిన పర్యవేక్షణ...:** ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే కార్యాలయ అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమయపాలన పాటించని, దురుసుగా ప్రవర్తిస్తున్న కార్యాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## పొదపాటి శివకుమార్ (చక్రి)భాజపాలో చేరిక



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 22**

జై భారత్ నేషనల్ పార్టీ తరపున ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసిన పొదపాటి చక్రి జై భారత్ నేషనల్ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం భాజపా పట్టణ శాఖలో నెల్లూరు జిల్లా ఇన్చార్జి వెంకయ్య నాయుడు సమక్షంలో చేరారు. భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మన్నేపల్లి వరప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి చుండి మురళి ధర్, ఉపాధ్యక్షులు బుర్ర కోటేశ్వరరావు, మాల్యాద్రి నాయుడు, ఎస్టి మోర్చా ఉపాధ్యక్షుడు జగన్నాధం వైకుంఠం, కార్యదర్శి యద్దనపూడి శ్రీధర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శివ మహేశ్వర రావు, సీనియర్ నాయకులు ముప్వల భూషయ్య, గుంటి శ్రీను, మహిళ నాయకురాలు ఎన్ ఎన్ ఆర్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా ఐలమ్మ జయంతిని ఘనంగా జరుపుకుందాం

**దొనకొండ సెప్టెంబర్ 22 పెన్ పవర్**



మండల కేంద్రంలో ఆదివారం రజక విద్యా సేవ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు దేవ లూటీ శంకర్ పర్యటన భాగంగా దొనకొండలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం వీరనారి తెలంగాణ తల్లి సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ స్ఫూర్తిని భావితరాలకు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈనెల 26వ తేదీ గురువారం తెలంగాణ సాయుధ పోరాట ప్రతీక వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లోని అన్ని గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు రజక కులస్తులు, రజక విద్య సేవ సంక్షేమ సంఘం సభ్యులు జయంతిని ఘనముగా నిర్వహించాలని రాష్ట్ర కమిటీ తరపున శంకర్ కోరారు.

## నూతన స్నానవాటికప్రారంభోత్సవం

### -అద్దేపల్లి రుద్ర భూమిలో



**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 22**

మండల కేంద్రమైన భట్టిప్రోలు పంచాయతీ పరిధిలోని అద్దేపల్లి గ్రామంలో నున్న స్మశాన వాటికలో నూతనంగా నిర్మించిన స్నాన వాటికను ఆదివారం ప్రారంభించడం జరిగింది. ఈ స్నాన వాటికను ధాత కుందేటి లక్ష్మీనారాయణ ధర్మపత్ని శ్యామలాంబ గార్ల జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీరాములు ధర్మపత్ని అంకమ్మ గార్లు నిర్మింప చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ హిందువులందరూ హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి సహకరించవలసిందిగా కోరారు. ఈ స్నానవాటిక నిర్మాణానికి రూ 1 లక్ష 25 వేలు ఖర్చు అయిందని,ఇంకా దాతలు ముందుకు వచ్చినట్లయితే మిగిలినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు కూడా పూర్తి చేయడానికి వీలవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దహన వాటికను నిర్మింప చేసినటువంటి దాత బొలిశెట్టి శ్రీనివాసరావు,కుందేటి శ్రీనివాసరావు,కుందేటి రమేష్,మద్దుల చంద్ర కిషోర్,కుందేటి శ్రీమన్నారాయణ,పసుపులేటి శివరామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ కే వైసీ నమోదు చివరి తేదీ నేడే

**దొనకొండ సెప్టెంబర్ 22 పెన్ పవర్**

మండల కేంద్రంలోని మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆదివారం మండల వ్యవసాయ అధికారి ఎల్. లక్ష్మీనారాయణ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ 2024 సంవత్సరంలో పంట నమోదు చేసుకున్న రైతులందరూ తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకొనుటకు ఈ రోజే చివరి తేదీని అన్నారు. ఈ సీజన్లో మండలంలో సుమారు 4,500 మంది రైతులు 13వేల 400 ఎకరాలలో పంట నమోదు చేసుకున్నారని, కంది, పొగాకు, పత్తి మరియు మిర్చి పంటలను సాగు చేశారని తెలిపారు. పంట కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని ఈ కేవైసీ తప్పనిసరి అని పేర్కొన్నారు.



# రాష్ట్రం సంక్షోభం నుంచీ సంక్షేమం వైపు అడుగులు

### ప్రజల నమ్మకానికి అనుగుణంగానే పాలన -ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం

### ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

**పలమనేరు సెప్టెంబరు 22,(పెన్ పవర్):**

రాష్ట్రం సంక్షోభం నుంచి సంక్షేమ పాలన దిశగా అడుగులు వేస్తోందని ఇందుకు కూటమి ప్రభుత్వ 100 రోజుల పాలనా ప్రగతే నిదర్శనమని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి మండలం తీర్థం గ్రామపంచాయతీ కేంద్రంలో ప్రభుత్వం తరఫున నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆదివారం ఆయన పాల్గొన్నారు. అంతకుముందు మొగలిపోద రేవులు, క్రైగల్ పసల మంద మెట్టలలో ఆయన పర్యటించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను గ్రామస్తుల నుంచి అడిగి తెలుసుకొని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పసలమంద మెట్టలో నూతనంగా ఏర్పాటు చేసిన బోరు మోటారును ఆయన పూజలు చేసి ప్రారంభించారు. అదేవిధంగా తీర్థము గ్రామంలో డ్రైనేజీ పనులకు భూమి పూజ,మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. అనంతరం జరిగిన ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు.గత ప్రభుత్వం ప్రజా వేదికను కూల్చి పాలన మొదలుపెడితే ఈ ప్రభుత్వం నూరు రోజుల్లో ప్రజలకు సంక్షేమం అందించి రాష్ట్రవ్యాప్తంగా 13 వేలకు పైగా ప్రజావేదికలతో కార్యక్రమాలను ప్రారంభించిందని తెలియజేశారు.ప్రజల నమ్మకానికి అనుగుణంగానే పాలన





కొనసాగుతుందని ఆయన తెలిపారు. నియోజకవర్గ పరిధిలో గత ప్రభుత్వం మూలన పడేసిన గ్రామీణ రోడ్ల నిర్మాణానికి ఈ ప్రభుత్వం రూ.147 కోట్ల రూపాయలు మంజూరు చేసి పనులు ప్రారంభించిందని తెలియజేశారు. గత ప్రభుత్వంలో వివిధ దశల్లో ఆగిపోయిన పేదల గృహాల పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు మంజూరు చేసి ,ఇండ్లు నిర్మించి ఇస్తామని మరోవైపు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తామన్నారు . గ్రామాల్లో సమస్యాత్మకంగా మారిన రహదారుల నిర్మాణానికి స్థానిక నాయకులు చొరవతో పరిష్కారం చూపితే, ప్రభుత్వం తరఫున నిధులు మంజూరు చేసి రోడ్ల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు.గత ప్రభుత్వం గ్రామపంచాయతీల నిధులను దారి మళ్లించి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయగా ప్రస్తుత ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసి గ్రామీణ ప్రాంతాల బలోపేతానికి ఇచ్చిన హామీలను నెరవేర్చిందని తెలియజేశారు. ఇక పంచాయతీల పరిధిలోని 14,15 ఆర్థిక సంఘ నిధులను ప్రస్తుత వర్షా బావ పరిస్థితులను గుర్తించుకొని త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా వాటికే నిధులు ఉపయోగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీఅధ్యక్షులు కిషోర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యంలతో పాటు మండల, పంచాయతీ చెందిన నాయకులు కార్యకర్తలు మరియు జనసేన నాయకులు, వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేసి

# రైతులకు మేలు చేసిన ప్రభుత్వం ఎన్డీయే నే...

### గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 22**

గత వైసీపీ భూకబ్జా పాలకులు అమలు చేసిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేసి రైతులకు మంచి చేసిన ప్రభుత్వం ఎన్డీయే అని గిద్దలూరు ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు ఇచ్చిన హామీ ప్రకారమే ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేయటం జరిగిందన్నారు. అదే విధంగా పేదవాడి కడుపు నింపే అన్న క్యాంటీన్ లను ప్రారంభించటం జరిగిందని, నాడు వైసీపీ పాలకులు గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేస్తే, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులు మంజూరు చేసి వాటికీ ప్రాణం పోశారన్నారు. అదే విధంగా గిద్దలూరు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేసిందన్నారు. ఎన్డీయే ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు సంక్షేమాన్ని అందించే మంచి ప్రభుత్వం అని, అర్హులైన ప్రతీ ఒక్కరికి పక్కా గృహాలు, పెన్షన్లు, ప్రభుత్వ పథకాలను అందించే జవాబుదారీ ప్రభుత్వమన్నారు ఆదివారం విలేకరులతో మాట్లాడారు గత వైకాపా ప్రభుత్వం అరాచక పాలన చేసిందని . ఏ వ్యక్తికి స్వేచ్ఛ స్వాతంత్రం లేదని తప్పుడు కేసులు పెట్టడం జైళ్లలో పెట్టడమే పనిగపెట్టుకున్నారే తప్ప పాలన లేదన్నారు .ఇదంతా ఒక ఎత్తైతే ఈదేశ భక్తుల ఆరాధ్యదైవం అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు కలియుగదైవం వెంకరేశ్వరస్వామి చెంతనే ఎంతో అపచారం చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసారని దేవుణ్ణి సైతం వారు దోచుకోవటంలో వదల లేదన్నారు. నాటిపాలకులకు దైవం అన్నా , ప్రజాలన్నా భయం భక్తి లేదన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని ఇది చేతల ప్రభుత్వం మని తెలిపారు. గిద్దలూరు నియోజకవర్గంలో తాము ఇచ్చిన హామీలన్నీ చేసి చూపిస్తాంమన్నారు . గిద్దలూరులో సగిలేరు వాగు వరద గ్రామం మీదకు రాకుండా రక్షణ గోడల నిర్మాణం చేయిస్తామన్నారు గతం లో తాను ఎమ్మెల్యే గా సగిలేరు వాగు అభివృద్ధి కి 16 కోట్ల రూపాయలు మంజూరు చేయించానని కానీ గత ప్రభుత్వం పట్టించుకోలేదని ,తిరిగి తానే సగిలేరు కు రక్షణ గోడలు నిర్మించితీరుతామని , ఈపని చేసిచూపిస్తామని తెలిపారు గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిన్నుకున్నామని , ప్రాధాన్య క్రమంలో అన్నిచేస్తామని తెలిపారు.

## అన్న క్యాంటీన్ కు 15వేలు విరాళం అందించిన పెద్ద కూరగాయల మార్కెట్ యూనియన్ సభ్యులు



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 22**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం పట్టణంలోని పెద్ద కూరగాయల మార్కెట్ యూనియన్ సభ్యులు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి గిద్దలూరు పట్టణంలోని అన్న క్యాంటీన్ నిర్వహణకు తమ వంతు సహకారంగా రూ. 15,000 ఎమ్మెల్యే కు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాజా హుస్సేన్, యాసం రాముడు, షేక్ రసూల్, అనప శ్రీను, సుభాని, లక్ష్మి, సావిత్రమ్మ, సుశీల తదితరులు పాల్గొన్నారు

## ఆశానికేతన్‌లో అనాథ పిల్లలకు అన్నదానం నిర్వహించిన సయ్యద్ ఘనిబాషా



**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 22**

కావలి రూరల్ మండల పరిధిలోని తాళ్లపాలెం గ్రామంలో ఉన్న ఆశానికేతన్ ఆశ్రమంలో అనాథ పిల్లలకు ఆదివారం హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనిభాష ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భముగా సయ్యద్. ఘనిబాషా మాట్లాడుతూ హ్యాపీ సేవా సంస్థ సలహాదారులు చెవురి. ప్రభయ్య తండ్రి అయిన కీర్తిశేషులు చెవురి. కోటయ్య జ్ఞాపకార్థం అనాథ పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు.ప్రతి ఒక్కరు ప్రార్ధించే పెదవులకన్నా సాయం చేసే చేతులు మిన్న అని నిరుపేదలను ఆదుకునేందుకు ముందుకు రావాలన్నారు. అనంతరం ఆశ్రమంలో చదువుకుంటున్న విద్యార్థులకు విద్యాసామగ్రి నోటుబుక్స్, పెన్నులు, పెన్సిల్స్, స్వీట్స్, ఫ్రూట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు ఎం. మాలకొండారెడ్డి, దాతలు చెవురి ప్రభయ్య, చెవురి విజయ, సయ్యద్ నౌషాద్ అలీ,ఆశ్రమ నిర్వాహకులు సుబ్బారావు, సిస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమాలతోనే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం. యు.టి.యఫ్





**కావలి, పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 22**

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఉద్యమాలద్వారానే సాధ్యపడుతుందని యు. టి. ఎఫ్. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కిలారి వెంకటేశ్వర్లు, జి. వి. చలపతి శర్మలు పేర్కొన్నారు. ఆదివారం పట్టణం లోని శ్రీసాయి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో యు.టి.యఫ్ కావలి రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ సభకు మండల అధ్యక్షుడు ముజీబ్ అహ్మద్ అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రధాన కార్యదర్శి జి.వేణుగోపాల్, ఆర్థిక కార్యదర్శి పి.చెన్న క్రిష్ణయ్యలు నివేదికలను సభాముఖంగా వివరించారు. ముఖ్య అతిధులుగా యు.టి. యఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కిలారి.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చలపతిశర్మ లు విచ్చేసి మాట్లాడుతూ ఉద్యమాలతోనే ఉపాధ్యాయ, ఉద్యోగసమస్యలు పరిష్కారం అవుతాయని ఉద్ఘాటించారు. ఉద్యమాలలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.గత 50 సంవత్సరాలుగా ఉపాధ్యాయ హక్కులు, సంక్షేమానికి యు.టి.యఫ్ చేసిన పోరాటాలను వివరించారు. ఉద్యమానికి, మెరుగైన వసతుల కల్పన కోసం అమరజీవులు చెన్నపాటి, అప్పారి.వెంకటస్వామి,రామిరెడ్డి చేసిన సేవలను, త్యాగాలను గుర్తుచేశారు.అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే పూనుకోవాలి అని డిమాండ్ చేశారు.

**నూతన కమిటీ ఎన్నిక:-**

గౌరవ అధ్యక్షులుగా యస్.సత్యనారాయణ, అధ్యక్షులుగా ముజీబ్ అహ్మద్, ప్రధాన కార్యదర్శిగా జి.వేణుగోపాల్, కోశాధికారిగా పి.చెన్నక్రిష్ణయ్య ఎన్నికయ్యారు. అనంతరం ఇటీవల పదవీవిరమణ పొందిన హజరత్తయయ్య, పి.అంకుల్,తదితర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి మోమేంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఐ.హెచ్.యల్ ప్రసాద్,సి.ఆర్.యం లక్ష్మి, పి.మాధవ,తోట.వెంకటేశ్వర్లు తో పాటు అధికసంఖ్యలో ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఘనంగా గురజాడ అప్పారావు జయంతి




**పలమనేరు సెప్టెంబరు 22,(పెన్ పవర్):**

పలమనేరు పట్టణంలోని శ్రీవర్ర చెన్నారెడ్డి డిగ్రీకళాశాలలో గురజాడ అప్పారావు జయంతిని కళాశాల ప్రిన్సిపాల్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ బాబు మాట్లాడుతూ.. సమాజంలో సాంఘిక దురాచారాలను రూపుమాపేందుకు తన రచనలు ద్వారా ఎంతో కృషి చేసాడన్నారు. అందులో ముఖ్యంగా కన్యాశుల్కం నాటకంలో బాల్య వివాహాలు, వితంతు పునర్వివాహాలు, నిరక్షరాస్యత మొదలగు అంశాలను చక్కగా చిత్రీకరణ చేశారన్నారు.కావున విద్యార్థులు ఇలాంటి గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని సమాజంలోని సంఘ వ్యతిరేక కార్యకలాపాలను అడ్డుకోవాలని ఆయన అన్నారు. తెలుగు విభాగాదిపతి డాక్టర్ వాసు మాట్లాడుతూ... ఆధునిక కాలంలో గురజాడ లాంటి గొప్ప కవి ఎవరూ లేరని, ముఖ్యంగా ఆయన రచనల్లో దేశమును ప్రేమించు మన్నా గేయం ఒకటి చాలని,దీని ద్వారా ఆయన గొప్పతనం ఏంటో తెలియచేయడానికి అని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ షణ్ముగం, అధ్యాపకులు సుబ్బయ్య నాయుడు,బాలాజీ,కిరణ్ బాబు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# దామచర్ల ఆంజనేయులు జీవితం ఆదర్శ ప్రాయం

దీపావళి నుంచి ఉచితంగా మహిళలకు గ్యాస్ సిలిండర్లు

ప్రజలు ఛీ కొట్టినా వైసీపీ నేతలు తీరు మారదా

మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి














**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం సెప్టెంబర్ 22**

రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, వైసీపీని ప్రజలు ఛీ కొట్టినా తీరు మార్చుకోకుండా పదేపదే ఆ పార్టీ నేతలు అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు వర్ధంతి సందర్భంగా ఆదివారం టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలో మెగా జాబ్ మేళా, మెడికల్ క్యాంపునిర్వహించడంతో పాటు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మొదట మల్లవరప్పాడులో ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయలు విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం తూర్పునాయుడుపాలెంలో సబ్ స్టేషన్ నిర్మాణానికి , ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన, చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ దామచర్ల ఆంజనేయులు సామాన్య రైతు కుటుంబంలో పుట్టి స్వయంకృషితో సర్పంచ్ స్థాయి నుంచి మంత్రి స్థాయికి ఎదిగి పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ఈ ప్రాంత ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు. ఆయన నీతి, నిజాయితీ నైతిక విలువలతో రాజకీయాలు చేశారని, ఏ పదవి చేపట్టినా ఆ పదవికి వన్నె తెచ్చారని కొనియాడారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే రాష్ట్రంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. ఇచ్చిన హామీ మేరకు పింఛన్ రూ. 4 వేలకు పెంచాం, 16 వేల పోస్టులతో మెగా డీఎస్సి నోటిఫికేషన్ ఇచ్చాం. దీపావళి నుంచి మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందజేస్తాం. సూపర్ సిక్స్ హామీలు కూడా త్వరలోనే అమలు చేస్తాం. కొండపి నియోజకవర్గం తూర్పు నాయుడుపాలెంలో ఈ వంద రోజుల్లోనే సీసీ రోడ్ల నిర్మాణం, సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టాం. పేద ప్రజలపై భారం లేకుండా సోలార్ విద్యుత్ అందిస్తామన్నారు. తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని సైతం వైసీపీ నేతలు కల్తీ చేశారని, తప్పులు చేసి బుకాయించటం వైసీపీ నేతలకే చెల్లిందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీలు మాగుంట శ్రీనివాసరెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దామచర్ల జనార్ధన్, ఏలూరి సాంబశివరావు, ఇంటూరి నాగేశ్వరరావు, ముత్తుముల అశోక్ రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ , డా. గొట్టిపాటి లక్ష్మి, గూడూరి ఎరిక్షన్ బాబు, దామచర్ల సత్య, మాజీ ఎమ్మెల్యేలు దివి. శివరాం, నారపుశెట్టి పాపారావు, పోతుల రామారావు, కొండపి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## అడ్డరోడ్డు వద్ద ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న ఏడి శ్రీనివాసరావు

పుట్టా వారి పాలెం లోని ఎరువుల దుకాణంలో ఆకస్మిక తనిఖీలు



**పెన్ పవర్, సెప్టెంబర్ 22,అద్దంకి**

సంతమాగులూరు మండలంలోని పుట్టవారిపాలెం గ్రామం లో ఉన్న ఎరువుల దుకాణంలలో ఆదివారం మార్టూరు సహాయ వ్యవసాయ సంచాలకులు కె.వి.శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఓ ఫారం లు , ఇన్వాయిస్ మరియు బిల్లు పుస్తకాలు తనికి చేశారు. అలాగే ఈ పాస్ మిషను లో ఉన్న స్టాక్, గోడౌన్ లో ఉన్న స్టాక్ కి వ్యత్యాసాలు లేకుండా ఎప్పటికీ అప్పుడు అప్డేట్ చేసుకోవాలన్నారు .అలాగే మండలంలో ఉన్న ఎరువుల దుకాణంలో ఎవరైనా రైతులను మభ్యపట్టి అధిక ధరలకు అమ్మినట్లు అయితే మండల వ్యవసాయ అధికారి కి తెలియజేయలన్నారు. అలా కాకుండా ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్మినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎరువుల దుకాణ వ్యాపారులు అవకతవకలకు పాల్పడితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు . అదే విధంగా ప్రతి ఒక్క రైతు కూడా రైతు సేవ కేంద్రం ద్వారా, సొసైటీలలో ఎరువుల అందుబాటులో ఉంటాయని వ్యవసాయ సహాయ సంచాలకులు కె.వి శ్రీనివాసులు తెలిపారు.

## ముస్లింల ఐక్యతే ఐక్యవేదిక ఉద్దేశ్యం

జిల్లా అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ జాన్

నియోజకవర్గంలో అందరిని కలుపుకొని ముస్లింల సమస్యపై పని చేస్తా

కందుకూరు నియోజకవర్గ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా




**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 22**

ముస్లింల ఐక్యతే ఐక్యవేదిక ముఖ్య ఉద్దేశమని ముస్లిం ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ జాన్ అన్నారు. ముస్లిం ఐక్యవేదిక నియోజకవర్గ స్థాయి సమావేశం ఆదివారం స్థానిక మసీద్-ఎ- అస్మా లో నియోజకవర్గ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల హక్కులను కాపాడుకోవడం కోసం ముస్లింల ఐక్యవేదిక పనిచేస్తుందని నాకు నియోజకవర్గ స్థాయిలో బాధ్యత ఇచ్చి ప్రోత్సహించిన ముస్లిం పెద్దలకు జిల్లా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అహ్మద్ జాన్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గంలో ప్రతి ముస్లింను కలుపుకొని వారికోసం పనిచేస్తానని తెలియజేస్తున్నానని అన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు సయ్యద్ అహ్మద్ జాన్ మాట్లాడుతూ ముస్లింల ప్రజలందరి మధ్య ఐక్యత తీసుకురావడానికి ముస్లిం ఐక్యవేదిక తీవ్రంగా కృషి చేస్తుందని, ముస్లింల సామాజిక, రాజకీయ, ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం కోసం ముస్లింలందరినీ ఏకతాటిపై నడిపించడానికి ముస్లిం ఐక్యవేదిక పనిచేస్తుందని దీనిలో ప్రతి ఒక్కరు చేరి సంస్థను బలోపేతం చేయడానికి కృషి చేయాలని తెలిపారు. కందుకూరు నియోజకవర్గానికి యువకుడు, సామాజిక స్పృహ ఉన్న షేక్ మహబూబ్ బాషా ను అధ్యక్షులుగా నియమిస్తున్నామని ముస్లిం ఐక్యవేదిక అధికార ప్రతినిధి సయ్యద్ ఖలీల్ అన్నారు. అందరూ సహకరించి ముస్లిం ఐక్య వేదికను బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, పట్టణంలోని అన్ని మసీద్ మోజాన్లు, ఖాజీ యాసీన్,నసీర్ మౌళి, హ్యాపీ భాష, ఫజిల్, రహీం భాయి, ఏజాస్,ముస్తఫా, ఫిరోజ్, సలీమ్, హబీబుల్లా, అసదుల్లా, హబీల్, జహంగీర్ మలాంగ్, మస్తాన్, నజీర్ బాయ్, ఉస్మాన్, ఫయాజ్, బేగ్, నయూముల్లా, రహంతుల్లా, జహీద్, జిలాని, బాబు, ఐఎఫ్సి ఫౌండేషన్, ఎండిఓ ఫౌండేషన్ అధ్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు సయ్యద్ అహ్మద్ జాన్ ను, అధికార ప్రతినిధి సయ్యద్ ఖలీల్ లను దుశాలువాలతో ఘనంగా సత్కరించారు.

## సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగించాలి

మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం




**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 22**



సీతారాం ఏచూరి ఆశయాల్లో కొన సాగించాల్సిన బాధ్యత అందరిపై ఉందని మాజీ ఎమ్మెల్సీ బాలసుబ్రహ్మణ్యం అన్నారు. సీతారాం ఏచూరి సంతాప సభ కందుకూరు లోని యుటిఎఫ్ ఆఫీసు నందు సిఐటియు జిల్లా కార్యదర్శి సల్మా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం,ప్రజా సంఘాల జిల్లా నాయకులు ఎం.మోహన్ రావులు సీతారాం ఏచూరి చిత్రపటానికి పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ లౌకికవాది,పోరాటయోధుడు సీతారాం ఏచూరి మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యల పట్ల అవగాహన కమ్యూనిస్టు పార్టీలో అంకితభావంతో క్రిందిస్థాయి నుంచి జాతీయ కార్యదర్శిగా ఎదగడమ్మవామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులను ఏకం చేయటంలో ఆయన కీలక పాత్ర వహించారని కొనియాడారు.ఉత్తమ పార్లమెంటేరియన్ గా రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హోదా ప్రజా సమస్యలపై గొంతుకు వినిపించారని ఆయన ఆశయాలను కొనసాగించడమే మనము ఆయనకిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. మోహన్ రావు మాట్లాడుతూ ఏచూరి లేకపోవడం వామపక్ష పోరాటాలకు తీరని లోటు అని ఆయన గొప్ప రాజనీతిజ్ఞుడని్మప్రజల ప్రయోజనాలను కాపాడడానికి తాపత్రయపడేవాడన్మి బహుముఖ ప్రజ్ఞశాలిని కోల్పోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు.ఈ సంతాప సభలో వివిధ ప్రజాసంఘాల నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాసరావు ఫోటో ఆర్యవైశ్య మండల మాజీ అధ్యక్షులు శ్రీనివాసరావు గుండెపోటుతో మృతి



పెన్ పవర్ సెప్టెంబర్22, అద్దంకి

సంతమాగులూరు మండలంలోని ఏల్చూరు గ్రామ నివాసి సంతమాగులూరు మండల ఆర్యవైశ్య మాజీ అధ్యక్షులు ఏల్చూరి శ్రీనివాసరావు మధ్యాహ్నం గుండె పోటు తో మృతి చెందాడు. శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు. శ్రీనివాసరావు మృతి పట్ల పలువురు మండల నాయకులు మాజీ జెడ్పిటిసి చింతా రామారావు, దుద్దేల చినగాలయ్య, నక్క పెదగాలయ్య, దేవరపల్లి అంజిరెడ్డి,గ్రామ నాయకులు శ్రీనివాస్ రావు కి నివాళులర్పించారు.

# పందెం రాయుళ్లు అరెస్ట్

**12 మంది అరెస్ట్, 4 కోళ్ళు, 15,400/-రూ స్వాధీనం**



**కావలి : పెన్ పవర్ సెప్టెంబర్ 22**

కావలి రూరల్ మండలం పరిధిలోని పెద్దవరం-రాజు వారి చింతలపాలెం రోడ్ మార్గంలోని అడవిలో కోడి పందెం నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఆదివారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో రూరల్ సీఐ జి రాజేశ్వరరావు వారి సిబ్బందితో కలిసి కోడి పందెం స్థావరంపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో కోడి పందెం ఆడే 12 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 15,400 రూపాయలు నగదు , నాలుగు కోళ్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. అదేవిధంగా మండలంలో ఎక్కడైనా కోడిపందెం, పేకాట, మరియు గంజాయి అమ్మడం సమాచారం తెలిచినచో కావలి రూరల్ పోలీసులకు తెలియజేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై బాచి బాబు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవారి లడ్డును కల్తీ చేసిన జగన్ గ్యాంగ్ కు ఉరిశిక్ష వేయాలి

**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 22**



తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం లో జంతువుల కొవ్వును కలిపి 200 కోట్ల జనాభా ఉన్న హిందువులను, తిరుమల వేంకటేశ్వర స్వామి వారి మీద కుట్రలు చేసిన హిందూ ద్రోహి జగన్ మరియు వారి గ్యాంగ్ కు ఉరిశిక్ష వేయాలని కాపు ఉద్యమనేత వేల్పూరి శ్రీనివాసరావు కోరారు.ఆదివారం భట్టిప్రోలు విలేకరులతో ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి నాస్తికుడు గా ఉండి టీటీడీ బోర్డు చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి,గనుల మాఫియా డాన్ గా ఉన్న టీటీడీ బోర్డు చైర్మన్ సుబ్బారెడ్డి,టీటీడీ ఈఓ అదర్మా రెడ్డి లకు ఉరిశిక్ష అమలు చేయాలని రాష్ట్రపతి, ప్రధానమంత్రి మోడీ కి విజ్ఞప్తిచేశారు.హిందూ ధర్మ పరిరక్షణ ను అంతం చేయాలని జగన్ డైరక్షన్ లో కరుణాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి,అదర్మా రెడ్డి లు పాత్ర దారులే అన్నారు.గతంలో సిఎం గా ఉన్న వై ఎస్ రాజశేఖరరెడ్డి 10 లక్షల మంది హిందువులను మత మార్పిడి చేసిన విషయం ఉమ్మడి రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునన్నారు.అదే కోవలో తనయుడు జగన్మోహన్ రెడ్డి కూడా అన్య మతస్తులను శ్రీవారి ఆలయంలో నియమించటం ఉద్దేశపూర్వకమేనని శ్రీనివాసరావు అన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసులు దాడి

***పోలీసుల అదుపులో 9 మంది పేకాట రాయుళ్లు 1,13,560 స్వాధీనం.***

***కొత్తపల్లి గ్రామ సమీపంలోని పొలాల్లో నిర్వహించిన పేకాట శిబిరం.***

**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 22**

పామూరు మండలం కొత్తపల్లి గ్రామ పొలాల్లో నిర్వహిస్తున్న స్తున్న పేకాట శిబిరంపై ఆదివారం పామూరు పోలీసులు ఆకస్మిక దాడి చేసి 9 మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. కొత్తపల్లి గ్రామ సమీపంలోని పొలాల్లో రహస్యంగా పేకాట ఆడుతున్నట్లుగా పక్కా సమాచారం అందడంతో పామూరు ఎస్సై టి . కిషోర్ బాబు తన సిబ్బందితో పేకాట శిబిరంపై దాడి చేశారు . ఈ సందర్భంగా అక్కడ పేకాట ఆడుతున్న 9 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 1,13,560 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు . ఈ పేకాట శిబిరంపై దాడులు లో ఎస్సై తోపాటు పామురు పోలీస్ కానిస్టేబుళ్లు వెంకటేశ్వర్లు, ముల్లా, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరద విపత్తునకు జలదిగ్బంధంలో చిక్కుకున్న కుటుంబాలన్నింటిని పక్కాగా సర్వే చేశామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు

**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర బాపట్ల సెప్టెంబర్ 22**

వరద విపత్తునకు గురైన ఆయా జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర రెవిన్యూ శాఖ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్ పి సిసోడియ ఆదివారం వీక్షణ సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లాలో నష్టం జరిగిన పరిస్థితులను ఆయన అడిగి తెలుసుకున్నారు. సచివాలయాల వద్ద అర్హుల జాబితా నోటీసు బోర్డులో ప్రచురించాలన్నారు. సర్వేలో నమోదు కాని వారు తమ సమస్యలపై ఫిర్యాదులు చేసుకోవడానికి సచివాలయంలో లాగిన్ ఇస్తామని చెప్పారు. కృష్ణానది పరివాహక ప్రాంతమైన బాపట్ల జిల్లాలోని 24 లంక గ్రామాల ప్రజలకు పూర్తిగా నష్టం వాటిల్లిందని సిసోడియాకు జిల్లా కలెక్టర్ వెంకట మురళి వివరించారు. ఆ గ్రామాలన్నీ జలదిగ్బంధంలో ఉండగా తదుపరి సహాయక చర్యలు చేపట్టామన్నారు. సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించి పక్కాగా సర్వే నిర్వహించాయన్నారు. 499 మంది లబ్ధిదారుల ఈకేవైసీ ప్రక్రియ మిగిలిపోయిందన్నారు. సాంకేతిక సమస్యలు తలెత్తడంతో 200 మంది వివరాలు సర్వే యాప్ లోనే సూపర్వైజర్ లాగిన్ లో ఉండిపోయాయని చెప్పారు. మరో 250 మంది వివరాలకు సర్వే చేసిన వారి ఐడి నెంబర్



చూపడం లేదన్నారు. 490 చిన్న చిన్న సమస్యలు తలెత్తయని వాటి పరిష్కారానికి అనుమతి ఇవ్వాలన్నారు. వరద నష్టపరిహారానికి అర్హులైన వారి జాబితా సచివాలయాల వద్ద ప్రకటిస్తామన్నారు. సామాజిక తనిఖీ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే లంక గ్రామాలలోని ప్రజలు ఫిర్యాదులు చేసుకోవడానికి సచివాలయాలకు లాగిన్




కేటాయించాలన్నారు. ప్రజలు ఎవరైనా ఆన్ లైన్ లో తమ పేర్లు చూసుకోవడానికి పబ్లిక్ డొమైన్ లో వివరాలను నిక్షిప్తం చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జల వనరులు, వ్యవసాయ, మత్స్యశాఖ అధికారులు మల్లికార్జున, రామకృష్ణ,, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయానికి పక్కా భవన సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి వినతి

**గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన కొమరోలు గ్రంథ పాలకురాలు ప్రసన్నకుమారి.**

**దశాబ్దాల కాలం నుంచి ప్రైవేటు అద్దె భవనంలో గ్రంథాలయం నిర్వహణ**


**గ్రంథాలయానికి పక్క భవనం లేకపోవడంతో పాఠకులకు, నిర్వహణకు ఇబ్బందిగా మారింది.**

**చాలీచాలని అద్దె భవనంలో గ్రంథాలయాన్ని నిర్వహించాల్సి వస్తుంది.**

**ప్రైవేటు భవనాలకు బాడుగలు విపరీతంగా పెరిగిపోవడంతో పై అంతస్తులోని ఇరుకు గదులలో గ్రంథాలయాన్ని నిర్వహిస్తున్నాం.**

**కొమరోలు గ్రంథపాలకురాలు ప్రసన్నకుమారి.**





**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 22**

కొమరోలు లోని శాఖ గ్రంథాలయానికి పక్కా భవన సౌకర్యం కల్పించి గ్రంథాలయ నిర్వహణ కు పాఠకులకు తోడ్పాటు అందించాలని కొమరోలు గ్రంథ పాలకురాలు ఎంఎన్ ప్రసన్నకుమారి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు శనివారం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కొమరోలు కు వచ్చారు. కార్యక్రమం అనంతరం గ్రంథ పాలకురాలు ప్రసన్నకుమారి శాసనసభ్యులు అశోక్ రెడ్డిని కలిసి కొమరోలు లోని గ్రంథాలయానికి పక్కా భవనం సౌకర్యం కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కొమరోలు లోని శాఖ గ్రంథాలయానికి పక్కా భవనం లేకపోవడంతో దశాబ్దాల కాలంగా చాలీచాలని ప్రైవేటు బాడుగ గృహాలలో నిర్వహించవలసి వస్తున్నదని ఆమె వివరించారు. దీనితో పాఠకులకు , నిర్వహణకు అసౌకర్యంగా మారిందని ఆమె తెలిపారు .కొమరోలు లోని శాఖ గ్రంథాలయానికి పక్కా భవన సౌకర్యం కల్పించాలని కోరుతూ గతంలో ప్రజాప్రతినిధులకు అధికారులకు అనేక పర్యాయాలు వినతి పత్రాలు అందజేశామని, అయినప్పటికీ పక్కా భవన నిర్మాణం కార్యరూపం దాల్చలేదని పేర్కొన్నారు. కొమరోలు లో ప్రైవేటు భవనాలకు గిరాకీ పెరిగిందని దీనితో అద్దెలు కూడా భారీగా పెరిగాయని ,అందువల్ల గ్రంథాలయ శాఖ మంజూరు చేస్తున్న కొద్దిపాటి నిధులకు గ్రౌండ్ ఫ్లోర్ లో గల ప్రైవేటు భవనాలు లభించడం లేదని ,దీనితో విధిలేని పరిస్థితిలో గత ఐదేళ్లుగా ప్రధాన రోడ్డులోని పై అంతస్తులు గల ప్రైవేటు భవనంలో గ్రంథాలయాన్ని నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. పై అంతస్తులో గ్రంథాలయాన్ని నిర్వహిస్తున్నందువల్ల వృద్ధులు, మహిళలు, వికలాంగులు తదితరులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని ఆమె వివరించారు .కావున కొమరోలు లోని శాఖా గ్రంథాలయానికి పక్కా భవనం కల్పించి గ్రంథాలయ అభివృద్ధికి ,పాఠకులకు సౌకర్యం కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారులతో సంప్రదించి శాఖ గ్రంథాలయానికి పక్కా భవన సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానని శాసనసభ్యులు అశోక్ రెడ్డి గ్రంథపాలకురాలు ప్రసన్నకుమారికి హామీ ఇచ్చారు .ఆ కార్యక్రమంలో కొమరోలు మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ నేత ముత్తుముల సంజీవరెడ్డి ,జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షులు గజ్జలకొండ నారాయణ , కొమరోలు వార్డ్ మెంబర్ షేక్ సుభాని, తహసిల్దార్ భాగ్యలక్ష్మి ఎంపీడీవో నరసయ్య, ఎంఈఓ వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.

## తాడేపల్లి మాజీ సీఎం జగన్ ఇంటిని ముట్టడించిన బీజేపీ నేతలు..





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 22:**

తిరుమల కల్తీ లడ్డు వివాదం నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ యువమోర్చా ఆధ్వర్యంలో జగన్ ఇంటి గేట్ ముందు ఆందోళన... బిజెపి యువజన విభాగం భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మిట్టా వంశీ కృష్ణ నాయకత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి ఇంటిని ముట్టడించారు. తిరుమల శ్రీవారి దేవాలయం వద్ద వెంటనే జగన్ మోహన్ రెడ్డి 108 ప్రదక్షిణాలు చేసి, మోకాళ్లపై కూర్చొని లెంపలు వేసుకుని హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది హిందువులను జగన్ మోహన్ రెడ్డి క్షోభకు గురి చేశాడు. ఇప్పటికైనా తిరుపతి లడ్డు విషయంలో తాను చేసిన తప్పిదాల పాపం మొన్నటి ఎన్నికల ఫలితాలలో పండింది. జగన్ మోహన్ రెడ్డి ఇంటికి కాషాయ రంగులు వేసిన బిజెపి యువమోర్చా నాయకులు... సింధూర కలర్ పెయింట్ ప్యాకెట్లతో ఇంటిపై ఆఫీస్ పై దాడి , జగన్ ఇల్లు గేట్లన్నీ సింధూర కలర్ పెయింట్ పూశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఇంటి ముందు దిష్టిబొమ్మ దగ్ధం. చేశారు. వీరు చేస్తున్న ఆందోళనను పోలీసులు అడ్డుకున్నారు. ఇది ఇలా ఉండగా బీజేపీ నేతలను అదుపులోకి తీసుకుని మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# దామచర్ల ఆంజనేయులు గారికి నివాళులర్పించిన గొట్టిపాటి లక్ష్మి

**దర్శి,పెన్ పవర్ సెప్టెంబర్: 22**

విలువలతో కూడిన రాజకీయాలు చేసి ప్రజాసేవలో తెలుగుదేశం పార్టీలో చివరి శ్వాస వరకు పనిచేసిన మహానాయకుడు దామచర్ల ఆంజనేయులు గారు, దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి.రాజకీయాల్లో ఆదర్శనీయులు 'దామచర్ల ఆంజనేయులు. తెలుగు ఉమ్మడి రాష్ట్రానికి మంత్రిగా పనిచేసి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న దివంగత దామచర్ల ఆంజనేయులు రాజకీయాలలో మాకందరికీ ఆదర్శనీయులని దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. ఆదివారం ఆమె మాజీ మంత్రివర్యులు స్వర్గీయ శ్రీ దామచర్ల ఆంజనేయులు గారి 17వ వర్ధంతి కార్యక్రమానికి విచ్చేసి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. డా,, లక్ష్మీ తో పాటు.. డాక్టర్ కడియాల లలిత్ సాగర్ , ఒంగోలు పార్లమెంటు సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్ధన్ రావు గారు, యువ నాయకులు శ్రీ దామచర్ల సత్య , సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డా.శ్రీ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, విద్యుత్ శాఖ మంత్రివర్యులు శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అధ్యక్షులు శ్రీ నూకసాని బాలాజీ ,నరసరావుపేట పార్లమెంటు సభ్యులు శ్రీ లావు శ్రీకృష్ణ దేవరాయలు గారు, పర్చూరు శాసనసభ్యులు శ్రీ ఏలూరు సాంబశివరావు, కందుకూరు శాసనసభ్యులు శ్రీ ఇంటూరి నాగేశ్వరావు , నగర మేయర్ శ్రీమతి గంగాడ సుజాత , మాజీ శాసనసభ్యులు శ్రీ పోతుల రామారావు గారు, హర్షిని విద్యా సంస్థల చైర్మన్ శ్రీ గోరంట్ల రవి కుమార్ గారు, మాజీ శాసనసభ్యులు శ్రీ నారపుశెట్టి పాపారావు , మాజీ శాసనసభ్యులు శ్రీ దివి శివరాం డా. కందుల గౌతమ్ రెడ్డి మరియు తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ. టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం గ్రామంలో ఏర్పాటుచేసిన స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు గారి సంస్మరణ సభ కార్యక్రమంలో పాల్గొని గొట్టిపాటి లక్ష్మీ ప్రసంగించారు తూర్పునాయుడుపాలెం సర్పంచిగా 1962లో రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన దామచర్ల తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం సమయంలో టీడీపీలో చేరి 1983లో పీడీసీసీ బ్యాంకు అధ్యక్షునిగా పనిచేశారని చెప్పారు. 1990లో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షునిగా పనిచేసిన తీరును ఇప్పటికీ నాలాంటి యువ రాజకీయ నేతలకు పాఠాలుగా చెబుతారని వివరించారు. ఆయన 1994, 1999 ఎన్నికల్లో కొండపి





నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబునాయుడు మంత్రివర్గంలో దేవాదాయ శాఖ, మార్కెటింగ్, గిడ్డంగుల శాఖ మంత్రిగా పనిచేశారని గుర్తుచేశారు. వారి స్ఫూర్తిని కొనసాగించడంలో ఎమ్మెల్యే దామచర్ల జానార్ధనరావు, యువ నాయకుడు దామచర్ల సత్య ముందున్నారని ఆమె కొనియాడారు...ప్రకాశం జిల్లా రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకుని, వివాదాలకు వర్గాలకు దూరంగా ఉంటూ, వివాదరహితుడుగా ప్రజలకు సేవ చేయడమే ఆయన లక్ష్యంగా పనిచేశారని చెబుతుంటారు. ఆయన చరిత్ర ఈనాటి రాజకీయ నాయకులకు ఒక పాఠంగా తీసుకోవాలి. మా తాతయ్య గొట్టిపాటి హనుమంతరావు , దామచర్ల ఆంజనేయులు గారు ఆనాడు సహచర మంత్రివర్యులు గా పని చేశారు. నా చిన్నతనంలో మా తాతయ్య చెప్తూ ఉంటారు.. ఆంజనేయులు తాతయ్య పార్టీలో ఉన్నత విలువలు కలిగి, ప్రజలలో ఉంటూ ప్రజల కోసం పనిచేస్తూ ఉంటారని, ఆనాడు ఎన్టీఆర్ మంత్రివర్గంలో దామచర్ల ఆంజనేయులు పనిచేసి ప్రకాశం జిల్లాలో ముఖ్యంగా ఒంగోలు ప్రాంతంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఆయన కృషిని మనం మర్చిపోలేము అన్నారు. అదే స్ఫూర్తితో ఈనాటి తరంలో పెద్దలు దామచర్ల జనార్దన్, దామచర్ల సత్య కీర్తిశేషులు ఆంజనేయులు కృషిని ముందుకు తీసుకు వెళుతున్నారని, మనకు అర్థమవుతుంది. జిల్లా పార్టీ అధ్యక్షునిగా దామచర్ల జనార్ధన్ కష్టకాలంలో పార్టీని కార్యకర్తలకు అండగా ఉన్న మహా నాయకుడు అని కొనియాడారు. ఇక సత్య అన్న యువ కెరటం, నా లాంటి యువతకు సత్యన్న స్ఫూర్తి ఎంతో మేలు చేస్తుందని చెప్పక తప్పదని, దామరచర్ల కుటుంబం తెలుగుదేశంతో విడరాని బంధం ఏర్పరచుకొని, ప్రజల్లో చిరస్థాయిగా నిలుస్తుందని, మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఆనాటి నాయకుల స్ఫూర్తిని వారు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు మనకు ఆదర్శంగా నిలవాలని, వారు చేపట్టిన పథకాలు పునః ప్రారంభించి, ప్రజలకు ఆ ఫలాలు అందే విధంగా అందరూ కృషి చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మీ వివరించారు.

# ప్రజల కోసం పరితపించే వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు

### త్వరలో అమృత్ పథకం పనులు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభం -కావలి ప్రజలకు ఎల్లప్పుడూ సేవకుడిగా ఉంటాను ఎమ్మెల్యే కావ్య








**కావలి, పెన్ పవర్ సెప్టెంబర్ 22**

ప్రజల కోసం నిరంతరం పరితపించే వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. కావలి పట్టణంలోని 38వ వార్డులో ఆదివారం మూడవ రోజు "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వంలో జరిగిన 100 రోజుల పాలన వివరిస్తూ ఎమ్మెల్యే కరపత్రాలు పంపిణీ చేశారు. వార్డుకు విచ్చేసిన ఎమ్మెల్యే కు స్థానిక నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేళ్లు రాజకీయ అక్కసు ప్రదర్శించి రాక్షసానందం పొందిన నిరంకుశత్వం బద్దలై ప్రజల ఆకాంక్షల నుంచి ఉదయించిన కూటమి ప్రభుత్వానికి వంద రోజులు పూర్తయిందన్నారు. ప్రజల ఆకాంక్షలకు పట్టం కడుతూ అభివృద్ధే కంకణంగా ఇచ్చిన హామీలను ఒక్కోటిగా నిజం చేస్తూ వైసీపీ అరాచకత్వంతో కుంటుపడ్డ నియోజకవర్గానికి మళ్లీ జవసత్వాలు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం రూపురేఖలను మార్చే దిశగా ఈ వందరోజుల్లో వడివడిగా ఎన్నో అడుగులు వేసుకుంటూ కదులుతుందన్నారు. సంక్షోభంలోనూ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వం కే దక్కుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్రం ముందుకు సాగుతోందన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఐదు ఫైళ్లపై సంతకాలు చేయడం జరిగిందన్నారు. ఏరోజుకొస్తాయో తెలియని ఉద్యోగుల, పెన్షన్‌దారుల జీతాలు ఠంఛనుగా ఒకటినే జమ చేస్తున్నామన్నారు. అరకొర పింఛన్ స్థానంలో పెంచిన పెన్షన్ నేరుగా లబ్ధిదారుల ఇంటికే అందజేత కార్యక్రమం, అన్న క్యాంటీన్లకు అయిదేళ్ల గ్రహణం వీడి పేదోడి ఆకలి తీర్చుతూ కళకళలాడుతున్నాయన్నారు. అవ్వ తాతల పెన్షన్ 4000, వికలాంగుల పెన్షన్ 6000 చేయడం జరిగిందన్నారు. మెగా డిఎస్సీ విడుదల చేయడం జరిగిందన్నారు. ప్రజల ఆస్తులను బక్షించే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం జరిగిందన్నారు. విజయవాడ వరద బాధితులకు తక్షణ సహాయం అందించడం జరిగిందన్నారు. ఖాళీ ఖజానా నుంచి మళ్లీ ఆర్థిక పరిపుష్టి దిశగా పంచాయతీలు పయనిస్తున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో సూపర్‌సిక్స్ పథకాలు ప్రకటించిందన్నారు. అందులో ఒక్కో హామీని వడివడిగా అమలు చేస్తోందన్నారు. ఇప్పటికే పింఛన్ల పెంపు అమలు చేసిందన్నారు. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలెండర్ అందివ్వబోతోందన్నారు. కావలి పట్టణంలో అమృత్ పథకం పైలాన్ కూల్చిన చోటనే ఐ లవ్ కావలి ఐకాన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అమృత్ పథకం పనులను త్వరలో పూర్తిచేసి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసి కొత్తగా 7500 ఇళ్లకు తాగునీరు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. 2008 నుండి పెండింగ్ లో ఉన్న వైకుంటపురం ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. కావలి రైల్వేస్టేషన్లో లిఫ్ట సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనపగుంట మురుగునీరు వైకుంతపురం బావుల్లోకి ఇంకకుండా డ్రైనేజీ వ్యవస్థ ద్వారా బయటకు పంపే ఏర్పాటు చేస్తామని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. కావలి నియోజకవర్గ చరిత్రలో రికార్డు మెజారిటీ అందించి కావలి ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉన్నానని ఎలాంటి సమస్య వచ్చినా ఎప్పుడైనా తెలపవచ్చని, పరిష్కరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, డిఈ సాయిరాం, టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, పోతుగంటి అలేఖ్య, కండ్లగుంట మధుబాబు నాయుడు, బెజవాడ రవీంద్ర, జనసేన కావలి పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయి విఠల్, సమ్మను వెంకట సుబ్బయ్య, బిజెపి కావలి పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం, స్థానిక వార్డు నాయకులు, సచివాలయం సిబ్బంది, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి పొన్నూరు



**పెన్ పవర్ సెప్టెంబర్ 22**

పట్టణంలోని 31 వార్డులలో పరిసరాల పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు అన్నారు. స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో ఆయన పర్యటించి పారిశుద్ధ పనులను పరిశీలించారు. పరిశుద్ధ కార్మికులు సైడ్ కాల్వల్లో పూడికలు తీసి, రోడ్లపై చెత్తను శుభ్రపరిచారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే



**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 22**

ట్రంక్ రోడ్డు పై వ్యాపారులు కలిగిస్తున్న ట్రాఫిక్ అంతరాయన్ని నివారించడానికి కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి చర్యలు చేపట్టారు. రోడ్డు పక్కన, షాపుల ఎదుట వాహనాలను పార్క్ చేసుకునే విధంగా స్థలం కేటాయిస్తూ పోల్స్ ను నాటే కార్యక్రమం ఆదివారం చేపట్టారు. పోల్ లోపల ఎలాంటి వ్యాపారాలు నిర్వహించకుండా, పోల్ అవతల మాత్రమే వ్యాపారాలు చేసుకునే విధంగా వారికి స్థలం కేటాయిస్తూ మున్సిపల్, పోలీస్ అధికారుల సమన్వయంతో పనులను చేపట్టనున్నారు. బిపిఎస్ సెంటర్ లో జరుగుతున్న ఈ పనుల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి టెంకాయ కొట్టి పనులను ప్రారంభించారు. త్వరితగతిన పూర్తి చేసి ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్, ఒకటో వ పట్టణ సీఐ ఎండి ఫిరోజ్ , మాజీ మున్సిపల్ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, మరియు టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేసి రైతులకు మేలు చేసిన ప్రభుత్వం ఎన్డీయే

### గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి







**బెస్తవారిపేట, పెన్ పవర్ సెప్టెంబర్ 22:**

గత వైసీపీ భూకబ్జా పాలకులు అమలు చేసిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేసి రైతులకు మంచి చేసిన ప్రభుత్వం ఎన్డీయే అని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 3వ రోజు బెస్తవారిపేటలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు ఇచ్చిన హామీ ప్రకారమే ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేయటం జరిగిందన్నారు. అదే విధంగా పేదవాడి కడుపు నింపే అన్న క్యాంటీన్ లను ప్రారంభించటం జరిగిందని, నాడు వైసీపీ పాలకులు గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేస్తే, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులు మంజూరు చేసి వాటికీ ప్రాణం పోశారన్నారు. అదే విధంగా గిద్దలూరు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు విడుదల అయిన నిధుల్లో బెస్తవారిపేట మండల అభివృద్ధికి రూ. 2.50 కోట్లు, బెస్తవారిపేట పంచాయతీకి రూ. 93 లక్షలు నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు. ఎన్డీయే ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు సంక్షేమాన్ని అందించే మంచి ప్రభుత్వం అని, అర్హులైన ప్రతీ ఒక్కరికి పక్కా గృహాలు, పెన్షన్లు, ప్రభుత్వ పథకాలను అందించే జవాబుదారీ ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ టి. పార్వతీ, ఎమ్మార్వో జితేంద్ర కుమార్, స్థానికబుద్దుల ప్రేమానంద్, ఎంపీటీసీ ఖాజావలి, మండల పార్టీ అధ్యక్షులు సొరెడ్డి మోహన్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు పూనూరు భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుంటిక నరసింహా యాదవ్, పట్టణ అధ్యక్షులు దూదేకుల సైదులు, మరియు నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ మే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### చీరాల ఎమ్మెల్యే మద్దులూ రి మాలకొండయ్య









**చీరాల, సెప్టెంబర్ 22,పెన్ పవర్**

రాష్ట్రంలో ప్రజా సంక్షే మమే ధ్యేయంగా, ఎన్డీఏ కూ టమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందని,చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. చీరాల నియోజకవ ర్గంలో, చీరాల మండల పరిధి లోని, ఈపూరు పాలెం గ్రామం నందు, ఎమ్మెల్యే మద్దు లూరి మాలకొండయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన, ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. సీనియర్ నాయ కురాలు డాక్టర్ సజ్జా హేమలత కూడా, ఎమ్మెల్యే కొండయ్యతో పాటు హాజర య్యారు. ప్రజల దగ్గర నుండి ఎమ్మెల్యే కొండయ్య వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ, 100రోజుల ఎన్డీఏ పాలనలో, సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాల అమ లుతో, ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుంద న్నారు. అవ్వా తాతల పెన్షన్ రు. 4వేలు, వికలాంగుల పెన్షన్ రు. 6వేలు,లక్షలాది మంది పేద ల ఆకలి తీర్చే "అన్న క్యాంటీ న్లు, యువత భవిష్యత్తుకు "మెగాడీఎస్సీ", ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, వరద బాధితు లను ఆదుకోవడం లాంటి, అనేక సంక్షేమ కార్యక్రమాలతో, ప్రభుత్వం ప్రజల ఆదరాభిమా నాలతో, ముందుకు సాగుతుం దన్నారు. కేంద్రం, రాష్ట్రంలో ప్ర జా ప్రభుత్వాలు ఉన్నాయని, ప్రజల కోసమే పని చేస్తున్నా యని తెలిపారు. కార్యక్రమం లో అధికారులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.

## ఎస్సై టి కిషోర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన పందిటి హరీష్, యేల్చూరి బాలకొండలరావు



**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 21**

పట్టణంలోని పోలీస్ స్టేషన్ నందు ఆదివారం నూతన ఎస్సై టి కిషోర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన శుభాకాంక్షలు తెలియజేసిన పట్టణ టిడిపి ఫోర్ మెన్ కమిటీ అధ్యక్షుడు , టిడిపి టౌన్ యూత్ అధ్యక్షుడు పందిటి హరీష్,యేల్చూరి బాలకొండలరావు . అనంతరం ఎస్సై టి కిషోర్ బాబుకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థాన చైర్మన్ యేల్చూరి బాలకొండలరావు , ఆర్యవైశ్య యువనాయకులు మొగుళ్లూరి మధు, సోమిశెట్టి శ్రీను, సోమిశెట్టి లక్ష్మీనారాయణ, పెరుమాళ్ళ వంశీ, పబ్బతి నారాయణ, మంచికంటి హేమంత్ తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ డెలిగేట్ గా ప్రశంసా పత్రం అందుకున్న సుబ్బారావు

### ఘనంగా ఆర్టీసీ 69వ వార్షిక మహాసభ



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 22**

ఉద్యోగుల పొదుపు, పరపతి సంఘం ద్వారా ఉద్యోగులకు సేవలు అందించినందుకు కందుకూరు డిపోకు చెందిన నల్లూరి సుబ్బారావు కు ఉత్తమ డెలిగేటుగా ఎంపిక చేసి ప్రశంస పత్రమును ఎండి ద్వారకా తిరుమలరావు అందజేశారు. శనివారం విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఏపీఎస్ఆర్టీసీ సిసిఎస్ 69 వ వార్షిక మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభకు రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ డిపోల నుండి 175 మంది క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ డెలిగేట్స్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏపీఎస్ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల పొదుపు పరపతి సంఘం అభివృద్ధిలో డెలిగేట్స్ పాత్ర గణనీయంగా ఉందని అన్నారు. కొత్తగా సభ్యులను సంఘంలో చేర్పించడం, రికరింగ్ డిపాజిట్ పథకంలో సభ్యుల చేర్పించడంలో సంఘం డెలిగేట్స్ యొక్క కృషి అనిర్వచనీయమని అన్నారు. బహుమతులు ప్రశంస పత్రం అందుకున్న వారికి డిపో మేనేజర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ ప్రసాద్, నాయకులు రాజు, మహేష్, శివ, కొండలు, రహమతుల్లా, స్వామి అభినందనలు తెలిపారు.

## నారా చంద్రబాబు,లోకేష్ ఆజ్ఞలు శిరసా వహిస్తా మాలేపాటి



కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 22

కావలి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వందరోజుల పాలన పూర్తయిన సందర్భంగా అభినందనలు తెలియజేశారు. గత వైసిపి ప్రభుత్వం లో నకిలీ మద్యం అమ్మి వేల కోట్లు దోచుకున్నారని, ఇప్పుడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో నాణ్యమైన మద్యం తక్కువ ధరలకు ఇవ్వటం జరగబోతుందని అన్నారు. అవ్వ తాతల పెన్షన్ 4000, వికలాంగుల పెన్షన్ 6000, చేసి ఒకటో వ తేదీనే పూర్తిస్థాయిలో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ వంద రోజుల్లో బ్రహ్మాండమైన పరిపాలన అందించిన మా అధినాయకుడు నారా చంద్రబాబు నాయుడు భవిష్యత్తులో కూడా రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తామని తెలిపారు. నారా చంద్రబాబునాయుడు నారా లోకేష్ తనకు దైవంతో సమానమని వారి ఆజ్ఞలు శిరసా వహిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర మాట్లాడుతూ పార్టీ స్థాపించినప్పటి నుండి తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతూ క్రమశిక్షణ గల కార్యకర్తగా ఈ స్థాయికి చేరుకున్నానని, కొంతమంది వాస్తవాలు ఇప్పటికైనా తెలుసుకోవాలని హితబోధ చేశారు. ఇటీవల కాలంలో తాము మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో తమ పనులపై మంత్రివర్యులు నారా లోకేష్ ,రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు, కిలారి రాజేష్ , మరి కొంతమంది నేతలను కలవడం తప్పా ? అని ప్రశ్నించారు. ఏది ఏమైనా తాను చివరి వరకు తెలుగుదేశం పార్టీకే తన జీవితాన్ని అంకితం చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# 4 ఇసుక ట్రాక్టర్లు పట్టివేత, కేసుల నమోదు



**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 22:**

సరియైన అనుమతులు లేకుండా అక్రమ ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను స్థానిక ఎస్ఐ వీ.వెంకటరావు ఆదివారం పట్టుకున్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పెదపవని సమీపంలో గల మన్నేరు నుండి నరసాపురం మీదుగా కావలి వైపు ఇసుకను తరలిస్తున్నట్టు సమాచారం అందడంతో ఎస్సై తన సిబ్బందితో వెళ్లి ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను నరసాపురం చెక్ పోస్ట్ వద్ద పట్టుకున్నారు. ఇసుక తరలింపునకు సంబంధించి సరియైన పత్రాలు ట్రాక్టర్ వాహన చోదకుల వద్ద లేకపోవడంతో నాలుగు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని, డ్రైవర్లను అదుపులోనికి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. పట్టుబడ్డ నాలుగు ట్రాక్టర్లను సీజ్ చేసి, కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఎస్సై వెంకటరావు మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేసినట్లయితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు, పట్టుబడిన వాహనాలను కూడా సీజ్ చేయడం జరుగుతుందని, రేషన్ బియ్యం రవాణా, అక్రమ మద్యం, జూదం, తాగి వాహనాలు నడపడం వంటివి చేస్తే ఉపేక్షించేదిలేదని ఎస్ఐ వెంకట్రావు తెలియజేశారు.

# భక్తి శ్రద్ధలతో పోలేరమ్మకు పొంగళ్ళు



**కొనకనమిట్ల పెన్ పవర్ సెప్టెంబర్ 22**

కొనకనమిట్ల మండలంలోని గోట్లగట్టు గ్రామంలోని గ్రామ దేవత పోలేరమ్మ తల్లికి గ్రామస్థులు పొంగళ్ళు అత్యంత భక్తి శ్రద్ధలతో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పోలేరమ్మ ఆలయంలో మహిళలు పాల పొంగళ్ళను నైవేద్యంగా సమర్పించారు. గ్రామస్థులు పోలేరమ్మకు కుంకుమ బండ్లు కట్టారు. సమావృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలతో విరాజిల్లాలని, ప్రజలను కాపాడాలని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలతో సమావేశం




**పొన్నూరు పెన్ పవర్ సెప్టెంబర్ 22**

పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఆదివారం పార్టీ పొన్నూరు సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి అందరూ ఐక్యంగా ఉండి ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం మండలంలోని మామిళ్ళపల్లి, పట్టణంలోని కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ సైపుల్లా, డాక్టర్ రూత్ రాణి, ఆకుల వెంకటేశ్వరరావు, ఎంపీపీ భవనం పద్మలీల, షేక్ నాజరు తదితరులు పాల్గొన్నారు.

# హాకీ క్రీడకు వ్యాయామ ఉపా ధ్యాయులు సుందరరామిరెడ్డి చేసిన సేవలు ఎనలేనివి

### ఆంధ్రప్రదేశ్ హాకీ ఫెడరేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం. నిరంజన్ రెడ్డి

**చీరాల, సెప్టెంబర్ 22,పెన్ పవర్**

హాకీ క్రీడ అభివృద్ధికి వ్యాయామ ఉపాధ్యాయులు సుందర రామిరెడ్డి చేసిన సేవ లు ఎనలేనివని, ఆంధ్రప్రదేశ్ హాకీ ఫెడరేషన్ చీఫ్ ఎగ్జిక్యూ టివ్ ఆఫీసర్ ఎం.నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గోలి సదాశివరావు కళ్యాణమండ పంలో, ఇటీవల పదవీ విరమ ణచేసిన, వ్యాయామఉపాధ్యా యులు ఆళ్ల సుందర రామిరెడ్డి సన్మానసభకు, ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ, పూర్వపు ప్రకా శం జిల్లాలో, హాకీ క్రీడలో జాతీ యస్థాయిక్రీడాకారులనుతయా రు చేసిన ఘనత, సుందరరా మి రెడ్డికే దక్కుతుందన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు వై. శీన య్య మాట్లాడుతూ, వేసవి హాకీ శిక్షణా శిబిరాలు నిర్వహిం చడంలో సుందరరామి రెడ్డి కృషి మరువలేమన్నారు. 34 సంవత్సరాలుగా, వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేసి, చీరాల ప్రాంతంలో మంచి పేరు పొందారని అన్నారు. సుందర రామిరెడ్డి,పద్మావతి దంపతుల ని, వ్యాయామ ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సుందర రామిరెడ్డి శిష్యులు శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనే జింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు, వెంకటేశ్వరరావు, కృష్ణమోహన్, కుద్రా రామారా వు, వెలుగొండ రెడ్డి, వీరాంజనే యులు, ఏడుకొండలు, పవని భాను చంద్ర మూర్తి, ప్రకాష్, ధన, గోల్డి తదితరులు పాల్గొ న్నారు.



# ప్రజలకు మంచి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### -ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు -పోతురాజు మిట్టలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం -భారీ సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు






















**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 22**

రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తోందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఇది మంచి ప్రభుత్వం 3వ రోజు కార్యక్రమం కందుకూరు పట్టణంలో పోతురాజు మిట్ట ప్రాంతంలో నిర్వహించారు. ముందుగా వార్డు నాయకులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు.పోతురాజు స్వామి గుడి వద్ద జరిగిన పూజా కార్యక్రమములో పాల్గొన్నారు. పట్టణ పరిధిలోని పోతురాజు మిట్ట ప్రాంతంలో ఇంటింటికి ప్రభుత్వం 100 రోజుల్లో అమలు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలు, స్టిక్కర్లును ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ 100 రోజుల ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలు ఒక్కోటిగా అమలుపరుస్తూ అవ్వ తాతల పెన్షన్ 4000, వికలాంగుల పెన్షన్ 6000, లక్షలాదిమంది పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు, యువత భవిష్యత్తుకు మెగా డీఎస్సీ , ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, వరద బాధితులను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతోందన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను త్వరలోనే అమలు చేస్తామని, అక్టోబర్ నెలలో నూతన పెన్షన్లకు శ్రీకారం చుడుతున్నామని, దీపావళి పండుగ నుంచి ఉచితంగా మహిళలకు మూడు సిలిండర్లు పథకం అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.గతంలో పట్టణంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలను తిరిగి స్వాధీన పరుచుకొని పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ చేయుటకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఇల్లు లేని పేదవారికి పట్టణంలో 2 సెంట్లు స్థలాన్ని, సొంత స్థలం ఉండి ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం సుమారు 4.00 లక్షల రూపాయలు అందిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడుతున్న డంపింగ్ యార్డ్ సమస్యను 6 నెలలో ఈ ప్రాంతం నుంచి ప్రజలకు ఇబ్బంది లేని ప్రాంతానికి తరలిస్తానని హామీ ఇచ్చారు.సభానంతరం ప్రజల నుంచి శాసనసభ్యులు వారు నేరుగా అర్జీలు స్వీకరించి వాటిని త్వరగతిన పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు ఏర్పాటుచేసిన పోషకాహార స్టాల్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ కె.అనూష, తహసిల్దార్ ఇక్బాల్, ఐసిడిఎస్ సిడిపిఓ శర్మిష్ట, సూపర్వైజర్ షేక్ షకీల, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఉన్నం వీరాస్వామి వార్డు నాయకులు మంగపాటి శ్రీనివాసరావు, వడ్డెళ్ళ రవిచంద్ర, బెజవాడ ప్రసాద్, బెజవాడ వెంకటేశ్వర్లు, షేక్ సలాం కోటపూరి శ్రీనివాసులు, నాయకులు చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, ముచ్చు శ్రీను, షేక్ రఫీ, కళ్యాణ్, టిడిపి మహిళా నాయకురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, వివిధ కమిటీల అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చాలన్న ఆర్ వెంకట్రావు




**దర్శి, పెన్ పవర్ సెప్టెంబర్ 22**

కూటమి ప్రభుత్వం పేదల కు ఇచ్చిన హామీలను అమలు చేసి రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రావు సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణలు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్ లో ఎస్ డి మౌలాలి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా హాజరు అయిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ మాట్లాడుతూ ఎన్నికలు ముందు సూపర్ సిక్స్ తో పాటు అనేక హామీలు కూటమి ప్రభుత్వం ఇచ్చిందని, వాటన్నిటిని అమలు చేయాలని ఆయన అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పేదల సాగులో వున్న ప్రభుత్వ భూములకు అన్ని హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పేదల దగ్గర వున్న 15 లక్షలు ఎకరాల అసైన్డ్ భూములు అన్యాక్రాంతం అయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భూ సమస్యలు రోజురోజుకు అధికమవుతున్నాయని వాటిని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలు చాలా ప్రాంతాల్లో నిరుపయోగంగా ఉన్నాయని, వాటిని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి పేదలకు ఇళ్ల స్థలాలకు ఉపయోగపడే విధంగా ప్రణాళికలు రూపొందించాలని కోరారు. కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి పేదలకు 5 లక్షల రూపాయలతో గృహ నిర్మాణం చేపట్టాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బందిపై అధికార పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు రాజకీయ ఒత్తిళ్లకు గురిచేసి,వారి ఉద్యోగ భద్రతకు రక్షణ లేకుండా చేస్తున్నారని,ఆ విధమైన రాజకీయ జోక్యాన్ని ఆపాలని వారు డిమాండ్ చేశారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించి ఉపాధి హామీ చట్టం సక్రమ అమలుకు కృషి చేయాలని కోరారు. ఉప ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి, నారాయణ లు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో చాలా ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు పేదవారికి పంచడానికి అనుకూలంగా ఉన్నాయని తక్షణమే ఆ భూమిని గుర్తించి భూమి లేని నిరుపేదలకు పంచాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ విజయ, జిల్లా ఆఫీస్ బేరర్లు రామారావు, జూపల్లి కోటేశ్వరరావు,ఆర్ లక్ష్మి, పి. ప్రభాకర్,గద్దల రవి,దాసరి శేఖర్ బాబు, కే కోటేశ్వరరావు, మండల నాయకులు, గ్రామాల నుండి కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో అనేక నిర్ణయాలు చేయడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నిర్మాణ సదస్సును నవంబర్ నెలలో కనిగిరి ప్రాంతంలో జరపాలని,గ్రామ సంఘాలు ఏర్పాటు చేయాలని, సంఘ సభ్యత్వం 40 వేలు చేర్పించాలని, జిల్లాలో ఉన్న భూ సమస్యలను గుర్తించి పోరాటానికి సిద్ధం కావాలని తీర్మానించడం జరిగిందని జిల్లా కార్యదర్శి ఆర్ వెంకట్రావు,మౌలాలి తెలియజేశారు.

# ఘనంగా ఆడపిల్లల దినోత్సవం




**వేమూరు(భట్టిప్రోలు) పెన్ పవర్ సెప్టెంబర్ 22:**

అంతర్జాతీయ ఆడపిల్లల దినోత్సవాన్ని పురస్కరించుకుని బూతుమల్లి గ్రామం లోని మోడ్రన్ రిచ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. వేమూరు గ్రామంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించి ఆడపిల్లల ప్రాముఖ్యత గురించి ప్లే కార్డులు చేత బూని ప్రచారం చేశారు.మోడ్రన్ రిచ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోఉత్తమ విద్య బోధన అందిస్తూ సామాజిక అంశాలపై కూడా అవగాహన కలిగించడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపల్ జయకుమార్ తెలియజేశారు. ఆడపిల్లల విశిష్టత గూర్చినటువంటి విలువలతో కూడిన విద్యను అందిస్తున్న ఇంగ్లీష్ మీడియం స్కూల్లో తమ పిల్లలను చేర్పించాలని విజ్ఞప్తి చేశారు, ఆయనతోపాటు వైస్ ప్రిన్సిపాల్ రాజేష్, మోషే పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# తప్పుదోవ పట్టించేందుకే "కూటమి ప్రభుత్వం" లడ్డు రాజకీయం...!

● జగన్ దిష్టిబొమ్మ దగ్ధం అవగాహనా లోపమే- ఎంపీపీ బడుగు రమేష్



**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 22:** అధికారంలోనికి వచ్చి వంద రోజులు గడుస్తున్నాసరే ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కూటమి ప్రభుత్వం, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే టీటిడి లడ్డు రాజకీయాన్ని తెరపైకి తెచ్చిందని ఎంపీపీ బడుగు రమేష్ ఆరోపించారు. హిందువులు పవిత్రంగా భావించే తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు లో కల్తీ జరిగిందంటూ సీఎం చంద్రబాబు కొత్త వాదన తెరపైకి తెచ్చి హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఎంపీపీ బడుగు రమేష్ ఎద్దేవా చేశారు. జూలై 9న లడ్డు శాంపిల్స్ పరీక్షకు పంపి, 23న రిజల్ట్ వస్తే ఇంతవరకు నిజనిర్ధారణ కమిటీ వేయకుండా కూటమి ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తోందని ఎంపీపీ ప్రశ్నించారు. లడ్డును సాంప్రదాయబద్ధంగా ఒక ప్రణాళిక ప్రకారం నిర్దేశించిన వ్యక్తులే తయారు చేస్తారని దానిలో బయట వ్యక్తుల ప్రమేయం ఉండబోదని కూటమినేతలకు తెలియదా? అని ఆయన ప్రశ్నించారు. లడ్డులో ఆవు నెయ్యికి బదులు గొడ్డు కొవ్వు, చేపనూనెతో అవినీతి జరిగితే టీటీడీ నుంచి రావాల్సిన ప్రెస్ నోట్, టిడిపి కార్యాలయం నుంచి రావడం ఏమిటని? ఆయన అనుమానం వ్యక్తం చేశారు. లడ్డులో జరిగిన కల్తీపై నిజనిర్ధారణ కమిటీ వేయాలని ఆయన డిమాండ్ చేస్తూనే, దీనిపై అవగాహన లేని కొంతమంది అవగాహన లేని కూటమినేతలు మాజీ సీఎం జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. లడ్డులో కల్తీ జరిగితే జగన్ ప్రమేయం ఎలా ఉంటుందని, ఆ మాత్రం కూడా టిడిపి నేతలకు తెలియదా? అని ఎంపీపీ ప్రశ్నించారు.తాము తలుచుకుంటే మండలంలోని గ్రామ గ్రామంలో సీఎం చంద్రబాబు దిష్టిబొమ్మలు దగ్ధం చేయాలని పిలుపునియ్యగలమని ఎంపీపీ బడుగురమేష్ హెచ్చరించారు.

## శ్రీ సత్తమ్మ తల్లి అమ్మవారి పండుగ మహోత్సవానికి





**గాజువాక:పెన్ పవర్, సెప్టెంబర్ 22:**గాజువాక బీసీ రోడ్డు రాజీమార్గంలో వెలిసిన శ్రీ సత్తమ్మ తల్లి నెల వారి పండుగ సందర్భంగా
గాజువాక ఎమ్మెల్యే రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆహ్వానించారు. ఆలయ కమిటీ సభ్యులు
పల్లా ని ఘనంగా సన్మానించారు . విజయవాడ వరద బాధితులకు శ్రీ సత్తమ్మ తల్లి గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో. 20వేల రూపాయలు చెక్కు అందజేశారు.
ఈ కార్యక్రమంలో చైర్మన్ సూరిశెట్టి శివ,అధ్యక్షుడుసత్తిబాబు,కోటి, సెక్రటరీ మల్ల సత్తిబాబు జోగ అప్పారావు. గోమాడ వాసు , కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఏం చేశారో చెప్పండి

● ఎంపీపీ బడుగు రమేష్ కి కూటమి నేతలుసూటి ప్రశ్న...



**కొయ్యూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 22:**గత వైసీపీ ప్రభుత్వంలో 100 రోజుల్లో ఏ అభివృద్ధి చేశారంటూ మండల టిడిపి నేతలు ఎద్దేవా చేశారు. ఆదివారం స్థానిక విలేకరులకు పంపిన ప్రకటనలో ఇలా పేర్కొన్నారు. మండల కూటమి నాయకులు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు బిజెపి పార్టీ నాయకుడు మెడిబోయిన చక్కరావు. బేతాళ అప్పారావు మాట్లాడుతూ...
వైసిపి పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో మీరు చేసింది ఏంటి మోసం కాదా అప్పటి తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 200 రూపాయలు పెన్షన్ 2000 కి పెచింది చంద్రబాబు నాయుడు అయితే, మీరు మాయ మాటలు చెప్పి 2000 పెన్షన్ ని 3000 రూపాయలు చేస్తాను అని చెప్పిన మీ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక పెంచుకుంటూ పోతాను అని మోసం చేసింది మీరు కాదా,
ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే 3000 పెన్షన్ నీ ఒకేసారి 1000 రూపాయలు పెంచి ఫస్ట్ తారీఖునే ఇంటి వద్దకు పంపించి ఇస్తున్న ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వం, మీరు అధికారంలోకి రావడానికి
మీ జగన్మోహన్ రెడ్డి సతీమణి స్వయాన ఇద్దరు పిల్లలుంటే ఒక్కొక్కలకి 15000 చొప్పున ఇస్తామని చెప్పి వక్కరికే ఇచ్చి మోసం చేసింది మీరు కాదా ఐదు సంవత్సరాలు పూర్తి అయిన ఇద్దరు పిల్లలకు ఇచ్చిన దిక్కేలేదు,మీరు అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ప్రజా వేదికనే కూల్చారు ,మీరు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి పేదవాడు అయిదు రూపాయలకే అన్నం పెట్టే అన్న క్యాంటీన్ ని కూల్చేశారు
మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 100 అన్న క్యాంటీన్లు పెట్టి ప్రతి పేదవాడికి ఐదు రూపాయలకే భోజనం పెడుతున్నాం అలాగే అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం మెగా డీఎస్సీ ఇది ఒక చరిత్ర తెలుసుకో
నువ్వు ఎంపీపీ గా ఉండి ఈ మూడు సంవత్సరాల్లో మీరు ఏమి అభివృద్ధి చేశావో అది చెప్పాలని మండల కూటమి నేతలు ఎంపీపీ బడుగు రమేష్ బాబు కి సూటి ప్రశ్న వేశారు.

# పాలకులము కాదు ప్రజా సేవకులం

## -100 రోజుల్లో వెయ్యి అడుగుల ముందుకు వేసిన ప్రభుత్వం.



**వేమూరు(భట్టిప్రోలు) పెన్ పవర్,సెప్టెంబర్ 22:** చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో తామంతా ప్రజా సేవకులుగా పనిచేస్తున్నామే తప్ప గత ప్రభుత్వంలో మాదిరిగా ప్రజలపై పెత్తనం చేయడం లేదని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పేర్కొన్నారు."ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని చావలి గ్రామంలో ఆనందబాబు పర్యటించారు. ముందుగా గ్రామంలోని శ్రీవాలేశ్వర స్వామి ఆలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాలన గురించి అడిగి తెలుసుకున్నారు.వారి ఇళ్లకు 'ఇది మంచి ప్రభుత్వం"లోగోను అంటించారు. అనంతరం కళ్యాణ మండపంలో గ్రామ సర్పంచ్ విష్ణు మొలకల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో గడచిన వందరోజుల పాలనలో కూటమి ప్రభుత్వం వెయ్యి అడుగులు ముందుకు నడిచి ప్రజలకు మేలు జరిగిందని విశ్వసిస్తున్నారని గుర్తు చేశారు.అరాచక పాలన నుంచి బయటపడ్డామన్న ఆనందంతో ప్రజలు ఉన్నారన్నారు.గత ఐదేళ్ల అరాచక పాలన కు ప్రజలు విసుకు చెంది కూటమి ప్రభుత్వానికి అధికారం అందించారన్నారు, ప్రజలు ఇచ్చిన అధికారాన్ని వమ్ము చేయకుండా ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. గడచిన వంద రోజులు పాలనలోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వృద్ధాప్య పెన్షన్ల ను రూ 4 వేలకు పెంచి ఎన్నికల్లో ప్రకటించిన విధంగా ఆ రోజు నుంచి కలిపి రూ 7వేలు అందించిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.వ్యవస్థలను భ్రష్టు పట్టించిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని పప్పులు ఊపులు నెట్టారని అటువంటి పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసేందుకు చంద్రబాబు నాయుడు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు.అందుకనే ఇది మంచి ప్రభుత్వంగా ప్రజలు భావిస్తున్నారని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ప్రజలకు మరింత మంచి జరిగే విధంగా సుభిక్షమైన పాలన అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే ఆనందబాబు తెలియజేశారు. సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి వై పిచ్చిరెడ్డి, తహసిల్దారు ప్రమీల, ఇంచార్జ్ ఎంపీడీవో అనురాధ,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వూసా రాజేష్,టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు,మాజీ ఎంపీపీ దండే వెంకట సుబ్బారావు,మైనేని మురళీకృష్ణ,ఎంపీటీసీ గాజుల నగేష్,ఉప సర్పంచ్ చినపద్దయ్య,టిడిపి నాయకులు గోపాలం సుబ్బారావు,పట్టెల దాశరధి,గాజుల కృష్ణమూర్తి,శివలింగ ప్రసాద్,లంకోజి మల్లేశ్వరరావు, ఉక్కుర్తి నాగయ్య, దాది లక్ష్మణరావు,వివిధశాఖల అధికారులు టిడిపి నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# "తమిళనాడుకు తరలిపోతున్న మణ్య సంపద"









## కోట్లాది రూపాయిల గ్రానైట్ సొమ్ము ఇతరుల పాలు

## బడిదేవర కొండపై కోట్ల రూపాయలతో "మైనింగ్ మాఫియా దందా"

## వైసీపీ అయినా...టిడిపి అయినా... వీళ్లదే హవా

**పెన్ పవర్ సెప్టెంబర్ 22:**పార్వతీపురం మండలం వెలగవలస వద్ద ఉన్న బడిదేవర కొండ వద్ద అక్రమ మైనింగ్ మాఫియా నేపథ్యంలో యధేచ్ఛగా తవ్వకాలు జరుగుతున్నాయి. ఆదివాసీ గిరి దేవుళ్ళు నెలకొని ఉన్న బడిదేవర కొండ నేడు తీవ్ర ముప్పు అంచున ఉంది. బడిదేవరమ్మ నిలయాన్ని తాకడం అంటే అరిష్టం అని పలువురు ప్రజా సంఘాల నాయకులు చెప్తున్నా పట్టించుకున్న నాథుడు లేడు. అటవీ శాఖకు సంబధించిన భూములను ఎలా...? కొల్ల గొడుతున్నారో...? అని మణ్య పెద్దలు వాపోతున్నారు. మైనింగ్ కాల పరిమితులు పూర్తి అయినా మైనింగ్ జరగడం విచిత్రంగా ఉంది అని మణ్య యువత ఆందోళన చెందుతున్నారు. ఆదివారం పెద్ద ఎత్తున బడిదేవర తల్లిని కొలిచేందుకు భక్తులు విచ్చేశారు. వర్షాలు కురుపించే మణ్య కల్పతరువు బడిదేవర తల్లిని రక్షించాలి అని, భారీ లారీలలో మణ్య గ్రానైట్ తమిళనాడు రాష్ట్రానికి తరలి పోతుంది అని, కోట్లాది రూపాయిల మణ్య గ్రానైట్ సొమ్ము ఇతరుల పాలు అవుతున్నా పట్టించుకున్న పాపాన ఎవ్వరూ పోలేదు అని, ఏపీలో ఏ పార్టీ అధికారం ఉన్నా వీరి దందాకు హద్దు అదుపు లేదని ఆదివాసీ గిరి ప్రజా తెలిపారు.

# విధి నిర్వహణలో ప్రజల మన్ననలు పొందిన ఇస్మాయిల్...

## బదిలీపై వెళ్లిన శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ ఇస్మాయిల్‌కు ఘన సన్మానం





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 22**
విధి నిర్వహణలో పట్టణ ప్రజల మన్ననలు పొంది , పారి శుధ్య కార్మికుల అభిమానాన్ని చూరగొన్న వ్యక్తి శానిటరీ ఇన్సెపెక్టర్ షేక్ ఇస్మాయిల్ అని సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ చెప్పారు. చిలకలూరిపేట మున్సిపాలిటీలో శానిటరీ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తూ షేక్ ఇస్మాయిల్ బదిలీపై వినుకొండ మున్సిపాలిటీకి వెళ్లారు. ఈ సందర్భంగా ఆదివారం సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ నాయకులు, పారిశుధ్య కార్మికులు ఇస్మాయిల్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగబైరు సుబ్బాయమ్మ మాట్లాడుతూ అన్నివర్గాలకు చెందిన ప్రజల మన్ననలు పొందుతూ సేవలందించే అధికారులు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని, అటువంటి వారిలో ఇస్మాయిల్ ఒకరని కొనియాడారు. పారిశుధ్య కార్మికుల సమస్యల విషయంలోనూ ఇస్మాయిల్ సానుకూలంగా స్పందించే వారని ,వారి సమస్యలను పరిష్కరిస్తూనే పట్టణ పారిశుధ్య విభాగంలో రాజీలేకుండా విధులు నిర్వహించారని తెలిపారు. శానిటరీ ఇన్సెపెక్టర్ షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సాధారణమని, కాని చిలకలూరిపేటలో పనిచేసిన కాలం మరిచిపోలేనిదని, ఎంతో మంది ఆప్తులను మిత్రులను సంపాదించుకున్నానన్నారు. తన పదవి కాలంలో నాకు అన్ని విధాలుగా సహకరించిన చిలకలూరిపేట పట్టణ ప్రజలకు, పట్టణ పారిశుధ్యాన్ని మెరుగు పరచటానికి తనతో కలసి ప్రయణించిన పారిశుధ్య సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షుడు పేలూరి రామారావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొమరగిరి చెంచయ్య, పుటల అక్కులయ్య, కె బాలకోటి, యకసిరి ఆదినారాయణ, గంగాధర్, ఎ అంజయ్య, ఆవుల పోతురాజు, పి సురేష్, దేవసహాయం, నాగేశ్వరరావు, జయరావు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరి సదాశివరావుకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపి శ్రేణులు..

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 22**



విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగి వస్తున్న మాజీ మార్కెట్ యార్డు చైర్మన్, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు కు వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఆయన అభిమానులు నాదెండ్ల మండల నాయకులు గ్రామ ప్రజలు స్వదేశాగమన శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వాగత బ్యానర్లు ఏర్పాట్లు చేశారు.

## ప్రత్తిపాటి చిన నారాయణమ్మకు నివాళులు అర్పించిన..టీడీపి నాయకులు

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 22:**
మాజి మంత్రివర్యులు, చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి ప్రత్తిపాటి నారాయణమ్మ ఇటీవల స్వర్గస్తులైన నేపథ్యంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా , నియోజకవర్గ సమన్వయకర్త, మాజి మార్కెట్ యార్డ్ చైర్మన్ నెల్లూరి సదాశివరావు , మాజి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఎస్ సుభాని , రూరల్ మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్ , అధికార ప్రతినిధి మురకొండ మల్లిబాబు షేక్ అజారుద్దీన్.కొమర వల్లి పాడు సొసైటి మాజీ అధ్యక్షుడు చిన్నం రవి,గుంజి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో నకిలీ ధృవపత్రాలతో 150 మంది ఉద్యోగులు... మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు



**కురుపాం పెన్ పవర్ సెప్టెంబర్ 22:** గిరిజన సంక్షేమ నాయకులతో ఆదివాసీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు ఆదివారం కురుపాంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో సుమారు 250 మంది నకిలీ ధృవపత్రాలతో ప్రభుత్వ ఉద్యోగులుగా చలామణి అవుతున్నారు అని, అన్యాయం, అక్రమంగా కొలువులు పొంది నిజ గిరిజనులకు వీరు తీవ్ర అన్యాయం చేస్తున్నారు అని, వీరిపై న్యాయ స్థానాల్లో కేసులు పెండింగ్ లో ఉన్నాయి అని, వీరిపై న్యాయ స్థానాల్లో పెండింగ్ కేసులు త్వరగా పూర్తి చేసేందుకు అన్నీ గిరిజన సంఘాలు ముందుకు రావాలి అని, అలాగే ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు జిఓ నంబర్ 3 ను రద్దు చెయ్యాలి అని డిమాండ్ చేశారు.

## శృంగవరం గ్రామంలో వైసీపీకి ఎదురుదెబ్బ......



**నాతవరం పెన్ పవర్ ( సెప్టెంబర్ 22):** మండలంలో గల శృంగవరం గ్రామంలో వైసీపీకి షాక్ తగిలింది.వైసీపీ నాయకుడు సుర్ల కన్నయ్య నాయుడు ఆదివారం టీడీపీ నాయకుడు,మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ చేతుల మీదుగా కండువా కప్పించుకొని టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా కన్నయ్య నాయుడు తన కుటుంబ సభ్యులతో కలిసి సుమారు 50 మంది టీడీపీలో చేరారని ప్రకటించారు.ఈ సందర్భంగా కన్నయ్య నాయుడు మాట్లాడుతూ మాజీ సర్పంచ్ ఉలబాల అప్పలనాయుడు మరియు టీడీపీ యూత్ లీడర్ సుర్ల చిన శ్రీనివాసు ఆధ్వర్యంలో పార్టీలో చేరానని టీడీపీ ప్రభుత్వం వంద రోజుల పాలనలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలు చేపట్టిందని ఇక నుంచి నేను పార్టీకి విధేయుడిగా ఉంటానని ఆయన అన్నారు.సీనియర్ నాయకులను గౌరవిస్తూ పార్టీ బలోపేతానికి పాటు పెడతానని తెలిపారు.
ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## "తాగునీటి సమస్యపై నేడు రౌండ్ టేబుల్ సమావేశం"


- కదలి రావాలని ఐద్వా పిలుపు





**పార్వతీపురం పెన్ పవర్ సెప్టెంబర్ 22:** పార్వతీపురం పట్టణానికి త్రాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉందని, తరాలు మారిన నీరు రంగు మారడం లేదని ఐద్వా జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీదేవి అన్నారు. త్రాగునీటి సమస్యలు పరిష్కారం చేయాలని అఖిల భారత మహిళా సంఘం ( ఐద్వా ) పార్వతీపురం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో గల 30 వార్డులలో, వీధులలో పర్యటించి ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ నాగావళి, జంఝావతి రెండు జీవ నదులు చెంతనే పారుతున్నా పార్వతీపురం పట్టణ ప్రజలకు తాగునీరు లేదని, ప్రజలు తాగునీటి సమస్యతో ఎన్నో ఏళ్లుగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వారానికి రెండు, మూడు రోజులకోసారే నీరు ఇస్తున్నారని, వారాని ఒక రోజు నీరిచ్చే రోజులూ కూడ ఉన్నాయని తెలిపారు. ఇచ్చే నీరు కూడా బురద నీరేనని అన్నారు. ఆ నీరు కూడా ఇంట్లోకి రాదు. పట్టణ జనాభా గత పది ఏళ్లలో రెట్టింపు పెరిగిందని, పట్టణానికి నీటి సరఫరా మాత్రం పెరగలేదని వాపోయారు. పట్టణంలో ఎన్నో ఇళ్లు కొత్తగా వచ్చాయని, అపార్టుమెంట్లు కూడా ఏర్పడాయని, నర్సిపురం, అడ్డాపుశీల, కృష్ణపల్లి, వెంకంపేట, బాలగుడబ నలుదిశలా పట్టణం విస్తరించిందని అన్నారు. పార్వతీపురం కేంద్రంగా జిల్లా ఏర్పడడంతో కొత్తగా ఎన్నో జిల్లా ఆఫీసులు, ఆసుపత్రులు, హెరిటల్స్, విద్యా సంస్థలు, బ్యాంకులు, వ్యాపార సంస్థలు వచ్చాయని, ఇంకెన్నో వస్తాయని, పట్టణానికి నీరే లేకుంటే పెరిగిన త్రాగునీటి అవసరాలకు ప్రతి రోజూ మున్సిపాలిటీ నీరు ఎలా ఇవ్వగలదని అన్నారు. కావున, ఈ పరిస్థితిపై చర్చించేందుకు తే. 23-9-2024 దిన ఉదయం 11 గంటలకు. ఎమ్మార్వో ఆఫీసు దగ్గర ఎన్జీఓ హోమ్ ఆఫీసులో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని తప్పకుండా పట్టణ మేధావులు, మహిళలు, ప్రజలు సమావేశానికి హాజరుకావాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ, శ్రామిక మహిళా సంఘం నాయకులు వి. ఇందిరా, ఐద్వా నాయకులు ఎం. గౌరి, సీఐటీయూ నాయకులు బి. సూరిబాబు, పి. సన్యాసి, ఎస్ఎఫ్ఐ నాయకులు పి. రాజశేఖర్ మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రపాలెంలో రూ. 20వేలు చోరీ..?



**కొయ్యూరు సెప్టెంబర్ 22 పెన్ పవర్:** మండల కేంద్రమైన రాజేంద్రపాలెంలోని ఓ క్లినికల్ ల్యాబ్ లో రూ. 20వేలు చోరీకి గురైనట్టు ఆలస్యంగా వెలుగు చూసింది. నడింపాలెం గ్రామానికి చెందిన షేక్ షాజహాన్ మన యువకుడు రాజేంద్రపాలెంలో గత కొంతకాలంగా క్లినికల్ ల్యాబ్ నిర్వహిస్తున్నారు. అయితే ఈనెల 20న సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో షాజహాన్ ల్యాబ్ తలుపులు దగ్గరకు వేసి, బయటకు వెళ్ళి, కేవలం కొద్ది నిమిషాల్లో తిరిగి వచ్చి చూడగా ల్యాబ్ లోని రూ. 20వేలు చోరీకి గురైనట్టు గుర్తించాడు. ఈ మేరకు బాధితుడు కొయ్యూరు పోలీసులను ఆశ్రయించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా వారం రోజుల క్రితం రాజేంద్రపాలెం గ్రామంలోని ఓ సెలూన్ షాపులో కూడా చోరీ జరిగి రూ. 7వేలు అపహరణకు గురైనట్టు విశ్వసనీయంగా తెలిసింది.

# సీతంపేటలో 5డి థియేటర్ ప్రారంభం ... కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

- అడలి వ్యూ పాయింట్, రెస్టారెంట్ ప్రారంభం



**పార్వతీపురం పెన్ పవర్ సెప్టెంబర్ 22 :** ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 27వ తేదీన సీతంపేట ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్ లో 5డి థియేటర్ ను ప్రారంభించుట జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ఆదివారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని అన్నారు. అన్ని ఏర్పాట్లు పక్కాగా జరగాలని ఆయన ఆదేశించారు. పర్యాటక దినోత్సవం సందర్భంగా 27వ తేదీ ఉదయం సీతంపేట మండలం అడలి వ్యూ పాయింట్ తో పాటు అచ్చట ఏర్పాటు చేసిన టెంటెడ్ అకామడేషన్, రెస్టారెంట్ ప్రారంభించడం జరుగుతుందని ఆయన చెప్పారు. అడలి వద్ద ఫుడ్ కోర్టులు, వివిధ స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని చెప్పారు. అడలి వెళ్లే మార్గంలో సవర కళలతో కూడిన స్వాగత తోరణాలను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. గిరిజన సంస్కృతి, పార్వతీపురం మన్యం జిల్లా పర్యాటక అభివృద్ధికి సూచకగా వివిధ కళారూపాలతో బోర్డులను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. పుష్ప ప్రదర్శన లేదా సాండ్ ఆర్ట్ ఏర్పాటుకు అవకాశాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రతి అంశంలోనూ పర్యాటక అభివృద్ధికి బాటలు వేసే విధంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అడలి వద్ద సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు సీతంపేట ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్కులో పర్యాటక వేడుకలకు ఏర్పాట్లు పక్కాగా చేయాలని చెప్పారు. సభాస్థలి వద్ద గిరిజన సాంస్కృతిక కళా ప్రదర్శనలు, సాంప్రదాయక సవర డాన్స్ వంటి నృత్య కళను ఏర్పాటు చేయాలని చెప్పారు. వేడుకలు వద్ద ఫుడ్ జోన్, గేమ్ జోన్ తో పాటు చిన్న పిల్లలు ఆడుకోవడానికి ఆట పరికరాలతో ప్రత్యేక ప్రదేశాన్ని ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. పారాగ్లైడింగ్ వంటి అంశాలను ఏర్పాటుకు యోచించాలని ఆయన సూచించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి యశ్వంత్ కుమార్ రెడ్డి, సహాయ ప్రాజెక్టు అధికారి జి చినబాబు, పర్యాటక అధికారి ఎన్ నారాయణరావు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఎం అన్నా దొర, గిరిజన సంక్షేమ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ సింహాచలం, జిల్లా విద్యాశాఖ అధికారి గార పగడాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇజ్రాయిల్ క్రూరత్వాన్ని ఖండించండి...





- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె.రాజు

**పార్వతీపురం పెన్ పవర్ సెప్టెంబర్ 22:** పాలస్తీనాపై అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ చేపడుతున్న క్రూరత్వాన్ని తీవ్రంగా ఖండించాలని ఎస్ఎఫ్ఐ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు కె.రాజు అన్నారు. పాలస్తీనా విద్యాసంస్థలపై ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం పార్వతీపురం స్థానిక కలక్టరేట్ ఆఫీస్ నుండి మెయిన్ రోడ్డు మీదుగా మేదరవీధి జంక్షన్ వరకు వెళ్లి తిరిగి కాంప్లెక్స్ కూడలి వరకు యుద్ధం వద్దు శాంతి కావాలనే నినాదాలతో ప్రదర్శన నిర్వహించి, ప్లే కార్డులతో నిరసన తెలిపారు.
ఈ సందర్భంగా కె.రాజు మాట్లాడుతూ ఎనిమిది నెలలుగా పాలస్తీనా గాజా ప్రాంతంలో ఇజ్రాయిల్ చాలా తీవ్రంగా బాంబు దాడులు చేపడుతుందని, ఈ దాడులలో లక్షల మంది ప్రజల ప్రాణాలు బలి కొన్నాయని తెలిపారు. ఐక్యరాజ్యసమితి, ప్రపంచ దేశాలు ఇజ్రాయిల్ యుద్ధం ఆపాలని, యుద్ధం వద్దు శాంతే ముద్దని ప్రతిపాదనలు చేపడుతున్నప్పటికీ ఇజ్రాయిల్ దాడులు విరమించకపోవడం అన్యాయమని అన్నారు. సామ్రాజ్యావాదపు దేశం అమెరికా యుద్ధ యంత్రాల అండదండలతో ఇజ్రాయిల్ ఈ ఘాతుకానికి పాల్పడుతుందని, ఈ క్రూరత్వమైన దాడులలో పదకొండు వేలమంది విద్యార్థులు మరణించారని తెలిపారు. అమెరికా, ఇజ్రాయిల్ పక్క ప్రణాళికతో విద్యాసంస్థలు, వైద్యశాలలపై అణుబాంబుల దాడులు చేపడుతుందని, నేటికీ విద్యా, వైద్యం, ఆహారము అందకుండా ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు. మానవత్వాన్ని చాటి చెప్పాల్సిన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమెరికాతో కుమ్మక్కై ఇజ్రాయిల్ని పాలస్తీనాపై ఉసిగొల్పుతోందని ఇది నీచమైన చర్యని మండిపడ్డారు. ప్రపంచ దేశాలతో తలపడుతూ, చౌకిదారుగా భారతదేశాన్నికి నిలుస్తానన్న మోడీ ఇజ్రాయిల్ ఊచకోతను ఎందుకు ఖండించడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా మోడీ అమెరికా రాయబారాలను రద్దు చేసుకొని, ఇజ్రాయిల్ దాడులకు వ్యతిరేకంగా పాలస్తీనకు మద్దతుగా నిలవాలని కోరారు. పాలస్తీనా పై ఇంత దారుణమైన దాడులు జరుగుతున్నా మన రాష్ట్ర అధికార ప్రతిపక్ష పార్టీలు కనీసం స్పందించకపోవడం అన్యాయమని, ఆయా పార్టీలు నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చి మానవత్వాన్ని చాటి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కె.డేవిడ్, జి.సురేష్, శివ, జై, శ్రీను, అంజలి, జ్యోతి, పల్లవి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# వైజాగ్ ప్రీమియర్ లీగ్ (సీజన్ -3) లో పాల్గొన్న సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్







**విశాఖ దక్షిణం, పెన్ పవర్, సెప్టెంబర్ 22 :** వైజాగ్ ప్రీమియర్ లీగ్(సీజన్ -3) , కె.ఆర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వైజాగ్ స్టార్ హెూటల్ లో క్రికెట్ టీమ్స్ ఆక్షన్ ( వేలం) కార్యక్ర మంలో విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా వంశీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడాకారులకు ప్రోత్సహించడంలో తాను ముందు ఉంటానని అదేవిధంగా ప్రతిభ ఉన్నవాళ్లు ఖచ్చితంగా మరింత ముందుకు వెళ్ళడానికి ఇలాంటి వాటి ని వేదికగా ఉపయోగించుకోవాలని సూచిం చారు .రాష్ట్రంలో విశాఖపట్నం అభివృద్ధిలో, అన్ని విధాలుగా నెంబర్ వన్ గా ఉండడానికి మేమంతా కృషి చేస్తున్నావని, మీరు కూడా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.10 ప్రాంచైజి లు పాల్గొని క్రీడాకారులను వేలం ద్వారా తీసుకున్నారు.
ఈ కార్యక్రమంలో నిర్వాహకులు , వివిధ ప్రాంచైజి ఒనర్స్, క్రీడాకారులు పాల్గొన్నారు....



## దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ నిమర్యాదపూర్వకంగా కలసిన ఈస్ట్ ఏ.సి.పి లక్ష్మణమూర్తి

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 22 :** విశాఖ జనసేన పార్టీ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివా స్ ని ఆదివారం ఈస్ట్ ఏ.సి.పి లక్ష్మణమూర్తి బొకే అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాంతి భద్రతలకు సంబంధిం చిన పలు అంశాలపై ఈస్ట్ ఏ.సి.పి లక్ష్మణమూర్తి వంశీకృష్ణ శ్రీనివాస్ తో చర్చించారు.



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, సెప్టెంబర్ 22 :** కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకు న్న శుభ సందర్భంగా ఆదివారం ఉదయం బీచ్ రోడ్ వై ఎం సి ఏ వద్ద సూర్య పవర్ ట్రీ పీపుల్ సోలార్ సంస్థ అధినేత ఎమ్. చంద్రబోస్ వారి ఆధ్వర్యంలో 3000 మందికి స్వీట్ బాక్స్ లు శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు గారి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి ఎం ఎల్ ఏ. మాట్లా డుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యు న్నతి కొరకే ఈ ప్రభుత్వం కృషి చేస్తుంద ని, సకాలంలో పెన్షన్ లు అన్నా కాంటీన్ లు,దీపా వళి కి మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలెండర్లు కల్పిస్తామన్నారు.
ఈ కార్యక్రమంలో నాగకుమారి, జోన్ 1 మీడియా కో - ఆర్డినేటర్ బైరెడ్డి పోతన్న రెడ్డి, కేంబూరి ధనలక్ష్మి, పీతల అవినాష్, అఖిల్, మూర్తియాదవ్, అత్యధిక సంఖ్యలో వాకర్స్ పాల్గొన్నారు.

# గణేష్ యూత్ ఆధ్వర్యంలో భారీ అన్నదానం

ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి





**విశాఖ సిటి, పెన్ పవర్, సెప్టెంబర్ 22 :**
వినాయక చవితి మహా పర్వదినాలు ముగింపు పురస్కరించుకుని 94 వ వార్డు పురుషోత్త పురం గ్రామంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్ర మాన్ని మాజీ శాసనసభ్యులు, టీ.డీ.పీ విశాఖ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి ప్రారంభించారు. ఈ సందర్భంగా గండి బాబ్జి మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు.ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. సేవా కార్యక్రమాలు చేస్తున్న యువతను అభి నందించారు.పురుషోత్తపురం,గణేష్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో , బమ్మిడి బాలాజీ,బమ్మిడి సత్యనారాయణ,చీర అప్పలరాజు,పిల్లల శ్రీనివాస్,పినిసెట్టి జగన్నా థం, సూర్యనారాయణ,జొన్నాడ త్రినాధ్ , దొరబాబు, రాము, చీర కన్నారావు, వై అప్పల రాజు, రాజారావు మేస్త్రి, బి మల్లికార్జున, మరియు నాయకులు పాల్గొనడం జరిగింది